https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 201 | కర్నూలు | గురువారం ఆగష్టు 21 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi










అమరావతి,ఆగస్టు20( : రాజధానిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించటం ఓ చారిత్రాత్మక క్షణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (అఓ అష్ట్రజీనిటతీజీఎజీఏబీ ఔజీతిటబీ) వ్యాఖ్యానించారు. దేశానికి విలువైన సేవలు అందించిన పారిశ్రామిక వేత్త రతన్ టాటాను గౌరవించుకోవాలనే ఏపీ ఇన్నోవేషన్ హబ్‌కు రతన్ టాటా పేరు పెట్టామని ఉద్ఘాటించారు. అత్యంత నిరాడంబర పారిశ్రామిక వేత్తగా సంపద సృష్టించిన రతన్ టాటా, టాటా ట్రస్టు పెట్టి దేశ ప్రజలకూ సేవలందించారని నొక్కిచెప్పారు. గివ్ బ్యాక్ టు ది సొసైటీ అనే విధానాన్ని ఆయన అవలంబించారని చెప్పుకొచ్చారు.రతన్ టాటా ఆలోచనలను భవిష్యత్ తరానికి అందించాలన్న లక్ష్యంతోనే ఆర్టీఐహెచ్‌ను ప్రారంభించామని వెల్లడించారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, అనంతపురంలోనూ దీనికి అనుబంధంగా కేంద్రాలు పనిచేస్తాయని వివరించారు. అమరావతిలోని మయూరి టెక్ పార్కులో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆర్టీఐహెచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్, మంత్రులు నారా లోకేష్ , నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, భారత్ ఫోర్జ్ చైర్మన్ బాబా కల్యాణి, అమర్ రాజా బ్యాటరీస్ చైర్మన్ గల్లా జయదేవ్ తదితరులు హాజరయ్యారు. ఆర్టీఐహెచ్‌లో వివిధ స్టార్టప్‌లను ముఖ్యమంత్రి చంద్రబాబు, టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ పరిశీలించారు. గిన్నీస్ వరల్డ్ రికార్డును సీఎం చంద్రబాబుకు గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. వన్ ఫ్యామిలీ– వన్ ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంగా ఏపీలో పనిచేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. గతంలో వన్ ఫ్యామిలీ ఒన్ ఐటీ ప్రొఫెషనల్ విధానంలో విజయం సాధించామని వెల్లడించారు. ఏపీలో 30 నుంచి 300 ఇంజనీరింగ్ కళాశాలలను కేవలం ఎనిమిదేళ్లలో స్థాపించామని గుర్తుచేశారు. ఐటీతో కలిసి ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్ ఎకానమీని సాధించాలని చెప్పుకొచ్చారు. అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశాన్ని దేవుడు తనకు ఇచ్చారని ఉద్ఘాటించారు. క్వాంటం వ్యాలీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇక విప్లవాత్మక అంశాలుగా మారబోతున్నాయని వెల్లడించారు. నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి అంతర్జాతీయ ప్రమాణాలు సాధించటంలో మన పరిశ్రమలు మెరుగైన ఫలితాలు సాధించాలని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనలు, ఎకో సిస్టం ఉంటేనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉత్పత్తులు సాధ్యమని ఉద్ఘాటించారు. అమరావతి ఆర్టీఐహెచ్‌కు అనుబంధంగా విశాఖపట్నం, రాజమహేంద్రవరం, అనంతపురం, తిరుపతిలలో ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదే టాటాల కల్చర్.. 'రతత్‌టాటా చనిపోయాక రాజకీయ నాయకులు కంటే ఎక్కువగా ఇండస్ట్రియలిస్టులు వచ్చారు. అయితే ఏపీ నుంచి తాను, కేంద్రమంత్రి అమిత్ షా ఆ రోజు వెళ్లాం. రతన్ టాటా నాకు చాలా బాగా తెలుసు. వాళ్లు చాలా సింపుల్‌గా ఉంటారు. అదే టాటాల కల్చర్. ఒక రోజు ఆయన నా వద్దకు వచ్చారు... ఫలక్ నామా ప్యాలెస్‌ను నిజాం నిర్మించారు. దానితో రతన్ టాటా ఫలక్ నామా ప్యాలెస్‌ను బెస్ట్ హెరిటేజ్ హ్పటల్‌ను రూపొందించారు. రతన్ టాటా దేశానికి ఎంతో ఆదాయ సృష్టించారు. హైదరాబాద్‌ను వదిలి రావడానికి నేడు ఎవ్వరూ ముందుకు రావడం లేదు. నాకు భగవంతుడు మరో అవకాశం అమరావతిని నిర్మించే అవకాశం ఇచ్చాడు. 25ఏళ్లలొ తెలుగు వారు అత్యధిక ఆదాయాన్ని విదేశాల్లో సంపాదించారు. డిజైన్‌లు అన్ని చేస్తున్నాం... మాత్రం కొంత వెనుకబడుతున్నాం. అందరు రాజకీయ నాయకులు తమ జీవనం కోసం కూడా రాజకీయాలపై ఆధారపడతారు. అందుకే నేను హెరిటేజ్‌ను ఏర్పాటు చేశాం.... రూ. 5వేల కోట్ల ఇప్పుడు ఆ కంపెనీ టర్నోవర్. పదేళ్లలో 11 నుంచి నాల్గోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగాం. 24 గంటల్లో లక్షా 67 వేల మంది ఈ హబ్‌లో రిజిస్టర్ అయ్యారంటే ఎంతమంది ముందుకు వస్తున్నారో చూడాలి. ఉద్యోగాలు చేయడం కాదు.. ఉద్యోగాలు ఇచ్చేలా ఎదగాలి. గతంలో ప్రతి ఇంటినుంచి ఒక ఐటీ ఉద్యోగి ఉండేలా కృషి. ఇంటినుంచి వ్యాపారవేత్త రావాలని పిలుపు. రతన్‌టాటా ఆశయాలను సజీవంగా ఉంచాలన్నదే మా లక్ష్యం. వన్ ఫ్యామిలీ–వన్ ఎంట్రప్రెన్యూర్ అనేది మన లక్ష్యం. అందరినీ ఇన్నోవేషన్ హబ్‌లో ఇంటిగ్రేట్ చేయాలని భావిస్తున్నాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అత్యధిక ఆదాయాన్ని విదేశాల్లో సంపాదించారు. డిజైన్‌లు అన్ని చేస్తున్నాం... అయితే ప్రొడక్ట్ మేకింగ్‌లో మాత్రం కొంత వెనుకబడుతున్నాం. అందరు రాజకీయ నాయకులు తమ జీవనం కోసం కూడా రాజకీయాలపై ఆధారపడతారు. అందుకే నేను హెరిటేజ్‌ను ఏర్పాటు చేశాం. రూ. 5వేల కోట్ల ఇప్పుడు ఆ కంపెనీ టర్నోవర్. పదేళ్లలో 11 నుంచి నాల్గోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం ఎదిగాం. 24 గంటల్లో లక్షా 67 వేల మంది ఈ హబ్‌లో రిజిస్టర్ అయ్యారంటే ఎంతమంది ముందుకు వస్తున్నారో చూడాలి. ఉద్యోగాలు చేయడం కాదు.. ఒక ఐటీ ఉద్యోగి ఉండేలా కృషి చేశాం. ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి వ్యాపారవేత్త రావాలి. రతన్‌టాటా ఆశయాలను సజీవంగా ఉంచాలన్నదే మా లక్ష్యం.




తిరుమల,ఆగస్టు20: టీటీడీపై అసత్య ప్రచారం విషయంలో సాక్షి మీడియాపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పరువు నష్టం దావా వేశారు. తిరుమలపై సాక్షిలో అసత్య ప్రచారం చేస్తున్నారని లీగల్ నోటీసులో తెలిపారు. సాక్షి మీడియా తక్షణమే టీటీడీకి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. టీటీడీకి రూ. 10 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని నోటీసులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో బీఆర్ నాయుడు మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా తాను తొమ్మిది నెలల నుంచి పనిచేస్తున్నానని తెలిపారు బీఆర్ నాయుడు. తిరుమల కొండపై అన్న ప్రసాదం సుమారు రోజుకు రెండు లక్షల మంది సేవిస్తున్నారని వివరించారు. అన్న ప్రసాదంలో వడలాంటి కొత్త పదార్థాలను చేర్చామని వెల్లడించారు. రద్దీ ఉండే ప్రాంతాల్లో కూడా అన్న ప్రసాదం సరఫరా జరుగుతోందని తెలిపారు. తిరుపతిలో స్థానికంగా ఉన్నవాళ్లకి నెలకు ఒకసారి శ్రీవారి దర్శనం గతంలో ఉండేదని.. మళ్లీ ఆ దర్శనాన్ని తాము పునరుద్ధరించామని చెప్పుకొచ్చారు. టీటీడీలో అన్యమతస్థులు ఎవరైతే పనిచేస్తున్నారో వాళ్లని వేరే డిపార్ట్‌మెంట్‌కి పంపించామని.. కొంతమందికి వాలంటరీ రిటైర్ట్‌మెంట్ ఇచ్చామని గుర్తుచేశారు బీఆర్ నాయుడు.

టీటీడీలో అన్యమతస్థులపై చర్యలు...టీటీడీలో అన్యమతస్థులపై ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. తిరుమల కొండపైన క్యాంటీన్‌లను వైసీపీ నేతలు తీసుకొని మాఫియాలాగా చేస్తున్నారని మండిపడ్డారు. శ్రీవాణి దర్శనం సమయం మార్చామని.. ఉదయం నుంచి రాత్రి వరకు కాకుండా వెంటనే జరిగేలా చూశామని వెల్లడించారు. వీఐపీ దర్శన టైమింగ్ కూడా మార్చామని తద్వారా సామాన్యులకు దర్శనం సులువు అవుతుందని వివరించారు. అలిపిరి వద్ద భద్రత కొంత ఆలస్యం అవుతుందని.. వాటి కోసం కొత్త ఎక్విప్‌మెంట్ సమకూర్చుకుంటున్నామని చెప్పుకొచ్చారు. టీటీడీ పేరిట నకిలీ వెబ్‌సైట్‌లను పెట్టిన వారిపై చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా టీటీడీ దేవాలయాలు ఉండాలని.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విన్నవించామని గుర్తుచేశారు బీఆర్ నాయుడు.

కొత్త దేవాలయాల నిర్మాణం.. టీటీడీలో మత మార్పిడిని నివారించడానికి కృషి చేస్తున్నామని.. అందుకు కొత్త దేవాలయాలు నిర్మించడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. హిందూ ధర్మ ప్రచారం కోసం ప్రత్యేక పుస్తకాన్ని భక్తులకు ఇస్తున్నామని వెల్లడించారు. సిమ్స్‌లో 600 పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. వాటిని వెంటనే భర్తీ చేయడానికి నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. శ్రీవారి ప్రసాదం నాణ్యత కోసం ప్రత్యేక ల్యాబ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. తాము ఎంత నిస్వార్థంగా పనిచేస్తున్న కొంతమంది పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. సాక్షి మీడియా హిందూ మతం మీద దాడి చేస్తోందని ఫైర్ అయ్యారు బీఆర్ నాయుడు. హిందూ ధర్మం అంటే జగన్‌కు పడదు.. జగన్ మోహన్ రెడ్డి, భారతి రెడ్డి ఎప్పుడైనా తిరుపతికి వచ్చి శ్రీవారికి తలనీలాలు ఇచ్చారా..? వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదం తిన్నారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ ధర్మం అంటే వారికి పడదని.. అందుకే దాడులు చేస్తున్నారని.. వారు దాడులు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అని నిలదీశారు. తాము తప్పు చేస్తే చెప్పాలి కానీ ఇలా నిందలు వేయడం సరికాదని హితవు పలికారు. మీరు ఎవరితో అయినా పెట్టుకోండి తనతో పెట్టుకోవద్దని హెచ్చరించారు. తన మీద దాడి చేయండి.. కానీ వెంకటేశ్వర స్వామిని అడ్డం పెట్టుకొని అసత్య ప్రచారం చేయొద్దని హితవు పలికారు. వైసీపీ నేత భూమాన కరుణాకర్ రెడ్డి అవినీతి సామ్రాట్, డెకాయిట్ అని ఆరోపించారు. రూ. 1600 వందల కోట్లు టెండర్లు ఇచ్చి పది శాతం పర్సెంట్ తీసుకున్నారని బీఆర్ నాయుడు విమర్శించారు.




నేరారోపణలు ఎదుర్కొంటూ అరెస్టై వరుసగా 30 రోజుల పాటు జైల్లో ఉంటే ప్రధాని మంత్రి దగ్గర్నుంచి ముఖ్యమంత్రిని, మంత్రులను తమ పదవుల నుంచి తొలగించే మూడు కీలక బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా (ంఎతిబి వాష్ట్రజీష్ట్ర) ఈ రోజు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులను ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లులు రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారుబిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కొంత మంది ప్రతిపక్ష ఎంపీలు ఆ బిల్లు ప్రతులను చింపేసి అమిత్ షా వైపు విసిరేశారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గుజరాత్ హోం మంత్రిగా ఉండగా అమిత్ షా కూడా అరెస్ట్ అయ్యారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ విమర్శించారు. ఆ విమర్శను అమిత్ షా ఖండించారు. అరెస్ట్‌కు ముందే తాను తన పదవికి రాజీనామా చేశానని తెలిపారు. కోర్టు నిర్దోషిగా ప్రకటించిన తర్వాతే తిరిగి ప్రభుత్వంలో చేరానని స్పష్టం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందితే నేర చరిత్ర ఉన్న నేతలకు కష్టకాలం మొదలైనట్టే. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టై 30 రోజుల పాటు జైలు జీవితం గడిపితే ప్రధాన మంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. కనీసం ఐదేళ్లు శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టై 30 రోజులు జైలు జీవితం గడిపిన వ్యక్తి 31వ రోజు వారి పదవిని కోల్పోతారు.

## మధ్యయుగాలకు నెట్టేసే బిల్లు: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులు నిర్బంధంలో ఉంటే ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే మూడు బిల్లులను పార్లమెంటుకు ముందుకు బీజేపీ తీసుకురావడంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకోవాలనే ఎన్డీయే తీరు చూస్తుంటే మన దేశాన్ని మళ్లీ మధ్యయుగ కాలంలోకి తీసుకెళ్తున్నట్టు అనిపిస్తోందని అన్నారు. ఈ బిల్లులను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా బుధవారంనాడు పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా బిల్లులున్నాయని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఇష్టారాజ్యంగా, ఏకపక్షంగా తొలగిస్తామనే బెదిరింపు వాతావరణాన్ని ఈ బిల్లు సృష్టిస్తుందని రాహుల్ అన్నారు. 'సదరు వ్యక్తికి మీ ముఖం నచ్చకపోతే ఈడీకి చెప్పి కేసు పెట్టిస్తారు. 30 రోజుల్లోనే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వ్యక్తుల అధికారులను ఊడపీకేస్తారు' అని రాహుల్ ఆరోపించారు.



## ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ నామినేషన్

న్యూఢిల్లీ: ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష 'ఇండియా' కూటమి ఇప్పటికే తమ అభ్యర్థిని ప్రకటించింది. దీంతో ఎన్నిక అనివార్యమైంది. ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని విపక్ష కూటమి ఎంపిక చేసింది.



# సంపాదకీయం

## మన బలం..బలగం అంతా అదే

ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట వేదికగా ఇచ్చిన 'మేడిన్ ఇండియా' పిలుపు దేశ పౌరులందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. భారతీయ వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించాలని, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో భారతీయుం.. భారత వస్తువులనే కొందాం అనే నినాదం విస్తృతమవుతోంది. జనంలోకి వెళ్తోంది. పండుగల వేళ.. ఇది శుభ పరిణామమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. రాజ్యాంగం పౌరులకు హక్కులను అందించినట్లే, ప్రాథమిక బాధ్యతలను కూడా నిర్దేశించింది. రోడ్లు, డ్రైనేజీ బాగోలేకపోతే.. వ్యవస్థలను, అధికారులను, రాజకీయ నాయకులను తిట్టుకుంటాం. ఇలాగైతే దేశం ఎప్పుడు అభివృద్ధి చెందుతుందంటూ ఆవేదన చెందుతాం. ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తాం. అయితే, మన హక్కుల కోసం ఎలాగైతే గొంతెత్తుతామో.. దేశానికి అవసరమైనప్పుడు మన వంతు కర్తవ్యం నిర్వర్తించాల్సిన బాధ్యత కూడా మనపై ఉంది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక బాధ్యతల గురించి చిన్నప్పుడు పాఠశాలలోనే చదువుకున్నాం. అయితే, ఆ బాధ్యతలను పాటించాలనే విషయం మర్చిపోతుంటాం. దేశానికి అండగా నిలబడాలని ప్రధాని నరేంద్ర మోదీ.. ఆగస్టు 15న ఎర్రకోట వేదికగా ప్రజలకు పిలుపునిచ్చారు. 'మేడిన్ ఇండియా' వస్తువులనే వాడాలని పిలుపునిచ్చారు.భారతీయ వస్తువులను వాడితేనే, దేశం ఆత్మ నిర్భరత సాధిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. అయితే, దేశ అభివృద్ధిలో పౌరుల బాధ్యత కూడా కీలకమని ప్రధాని మోదీ గుర్తు చేశారు. 'మేడిన్ ఇండియా' వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, ఉద్యోగ అవకాశాలను సృష్టించడం సాధ్యమవుతుంది. ఈ బాధ్యతను ప్రతి పౌరుడు స్వీకరించాల్సిన అవసరం ఉంది. భారతదేశంలో అనేక రంగాల్లో ఉత్పత్తులను తయారు చేస్తున్న స్థానిక బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయి. నిత్యావసర వస్తువుల నుంచి ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఔషధాల వరకు వివిధ రకాల ఉత్పత్తులను భారతీయ కంపెనీలు అందిస్తున్నాయి. వస్తువులు కొనుగోలు చేసే ముందు 'మేడ్ ఇన్ ఇండియా' లేబుల్‌ను తనిఖీ చేయడం ద్వారా స్థానిక ఉత్పత్తులకు మద్దతు ఇవ్వవచ్చు.'మేడిన్ ఇండియా' వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. ఈ చర్య దేశంలో డబ్బు రొటేషన్‌ను పెంచుతుంది, ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుంది, నిరుద్యోగ సమస్యను తగ్గిస్తుంది. స్థానిక ఉత్పత్తులకు డిమాండ్ పెరిగితే, కంపెనీలు ఉత్పత్తిని విస్తరించి, మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తాయి. ఇది దేశ జీడీపీని పెంచడమే కాక, రూపాయి విలువను బలోపేతం చేస్తుంది. అదనంగా, దిగుమతులపై ఆధారపడటం తగ్గడం వల్ల విదేశీ మారక నిల్వలు రక్షించబడతాయి. స్థానిక బ్రాండ్లకు మద్దతు ఇవ్వడం వల్ల కంపెనీలు ఆవిష్కరణలు, పరిశోధనలలో ఎక్కువ పెట్టుబడులు పెడతాయి, దీనివల్ల ఉత్పత్తుల నాణ్యత మెరుగవుతుంది. ఇది భారతీయ కంపెనీలను అంతర్జాతీయంగా పోటీపడే స్థాయికి తీసుకెళ్తుంది.చైనా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులు, ముఖ్యంగా చవకైన ఎలక్ట్రానిక్స్, గ్యాడ్జెట్స్, భారతీయ మార్కెట్లో గణనీయమైన స్థానాన్ని ఆక్రమించాయి. ఇవి కొనుగోలు చేయడం వల్ల దేశ ఆర్థిక వనరులు విదేశాలకు వెళ్తాయి, స్థానిక కంపెనీలకు నష్టం కలుగుతుంది. దీనిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వందిగుమతి వస్తువులకు బీఐఎస్ ప్రమాణాలను తప్పనిసరి చేస్తోంది. చైనా వస్తువులకు బదులుగా 'మేడిన్ ఇండియా' ఉత్పత్తులను ఎంచుకోవడం ద్వారా స్థానిక పరిశ్రమలను రక్షించడమే కాక, దేశ ఆర్థిక స్వావలంబనను పెంపొందిం చవచ్చు.'మేడిన్ ఇండియా' ఉత్పత్తులను కొనుగోలు చేయడం కేవలం ఆర్థిక నిర్ణయం మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును రూపొందించే బాధ్యత. ప్రతీ కొనుగోలు నిర్ణయం దేశంలో ఉపాధి, ఆవిష్కరణ, ఆర్థిక స్థిరత్వంపై ప్రభావం చూపుతుంది. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ కొనుగోళ్లలో 'కంట్రీ ఆఫ్ ఆరిజిన్' తనిఖీ చేయడం ద్వారా పౌరులు తమ వంతు కషి చేయవచ్చు. ప్రధాని మోదీ ఆశయం సాకారం కావాలంటే, ప్రతి భారతీయుడు ఈ బాధ్యతను స్వీకరించాలి. ఈ బ్రాండ్స్ మాత్రమే కాకుండా.. మనం ఏ వస్తువు తీసుకున్నా.. దాదాపు భారతీయ కంపెనీలు దాన్ని తయారు చేస్తున్నాయి. వస్తువులు తీసుకునే ముందు దానిపై 'కంట్రీ ఆఫ్ ఆరిజిన్' చూడాలి. భారత్‌లో ఉత్పత్తి అయితే, ఇక్కడ 'మేడ్ ఇన్ ఇండియా' అని ఉంటుంది. ఆన్‌లైన్‌లో కూడా కంట్రీ ఆఫ్ ఆరిజన్ ఉంటుంది. విదేశీ బ్రాండ్స్ అయినా.. దానిపై మేడ్ ఇన్ ఇండియా అని ఉంటే.. ఆ వస్తువులు కూడా తీసుకోవచ్చు.మేడిన్ ఇండియా వస్తువులు కొంటే.. వాటికి డిమాండ్ పెరుగుతుంది. ఫలితంగా వాటిని కంపెనీలు ఎక్కువ ఉత్పత్తి చేయాల్సి వస్తుంది. దీని కోసం ఆయా కంపెనీలు ఉద్యోగులను పెంచుకోవాల్సి ఉంటుంది. అలా ఉద్యోగులను నియమించుకుని కంపెనీలు ప్రొడక్షన్ పెంచితే.. ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక మందికి ఉపాధి లభిస్తుంది. నిరుద్యోగ సమస్య తగ్గుతుంది. ఎక్కువ మంది దగ్గర డబ్బులు ఉంటే.. ఎక్కువ వస్తువులు కొనుగోలు చేయొచ్చు.మేడిన్ ఇండియా' వస్తువు కొనాలనుకున్నప్పుడు.. కేవలం ఒక ప్రొడక్ట్ మాత్రమే కొనడం లేదనే విషయం గుర్తుంచుకోవాలి. ఆత్మ నిర్భర, సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన భారత్ కోసం ఒక్కో ఇటుక పేరుస్తున్నట్లే. ప్రపంచ దేశాలతో పోటీ పడి భారత్ సూపర్ పవర్‌గా ఎదగాలంటే.. మనం ఈ పని చేయక తప్పదు.

# హైదరాబాద్‌పై బారాన్ని తగ్గించేలా ఫ్యూచర్ సిటీ

హైదరాబాద్, ఆగస్టు 20, భారతదేశానికే నమూనాగా, అంతర్జాతీయ నగరాలతో పోటీ పడే స్థాయిలో "ఫ్యూచర్ సిటీ"ని నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఈ నగరం హైదరాబాద్ దక్షిణ భాగంలో 765 చ.కి.మీ. విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా భవిష్య నగర అభివృద్ధి సంస్థ ను ఏర్పాటు చేసింది, ఇది తెలంగాణ అర్బన్ ఏరియాస్ (డెవలప్‌మెంట్) యాక్ట్ - 1975 ప్రకారం పనిచేస్తుందిప్రస్తుత జీహెచ్ఎంసీ పరిధికి అవతల ఏర్పడనున్న ఈ జోన్‌ను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని తెలంగాణ ప్రభుత్వ ఆలోచన. ఈ నగరంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. నివాస సముదాయాల నుంచి నడిచే దూరంలోనే విద్య, వైద్య, ఉపాధి, ఉద్యోగం, వినోద సేవలు లభించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో "ఫ్యూచర్ సిటీ" ప్రాథమిక మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన సమీక్షా సమావేశంలో దీనిపై చర్చలు జరగగా, ఆయన సూచనల మేరకు మార్పులు చేసి తుది ప్రణాళిక త్వరలోనే ప్రకటించనున్నారు.ఫ్యూచర్ సిటీకి ఔటర్ రింగ్ రోడ్ , శ్రీశైలం హైవే, నాగార్జున సాగర్ హైవేలు సరిహద్దులుగా ఉండనున్నాయి. ఇది రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంకి సమీపంలో ఉన్న ప్రాంతం. ఇప్పటికే ఉన్న పారిశ్రామిక సంస్థల సమీపంలో విశాల భూమి లభ్యతతో, ఫ్యూచర్ సిటీ తెలంగాణ భవిష్యత్ ఆర్థిక శక్తికి కేంద్రంగా మారనుందని ప్రభుత్వం భావిస్తోంది. హైదరాబాద్ నగరంపై పడుతున్న ఒత్తిడిని తగ్గిస్తూ, స్మార్ట్ మౌలిక సదుపాయాలు కలిగిన, వేగవంతమైన ఆర్థిక వృద్ధి సాధించే ప్రత్యామ్నాయంగా ఈ నగరాన్ని అభివృద్ధి చేస్తారు. అభివృద్ధి బాధ్యతను తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చేపట్టింది. మాస్టర్ ప్లానింగ్ కోసం అంతర్జాతీయ స్థాయి సంప్రదింపు సంస్థల సహకారం తీసుకుంటున్నారు.ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌లో పర్యావరణ అనుకూలతలపై ప్రధాన దృష్టి సారించారు. వర్షపు నీటి నిర్వహణ కోసం పారిశ్రామిక, నివాస ప్రాంతాల్లో స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేస్తారు. ఇవి నీటిని గ్రహించి వరదలను నివారించగలవు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు పునర్వినియోగ నీటి వ్యవస్థలు, జీరో లిక్విడ్ డిశ్చార్జ్ విధానాన్ని అమలు చేస్తారు. అధిక సామర్థ్యం గల విద్యుత్ సబ్ స్టేషన్లు, గ్రీన్ కారిడార్‌లు, పాకెట్ పార్కుల నెట్‌వర్క్‌తో నగరం హరిత వాతావరణాన్ని బలోపేతం చేస్తుంది. "వాక్ టు వర్క్" కాన్సెప్ట్‌కు అనుగుణంగా నివాస సముదాయాలను క్లస్టర్ పద్ధతిలో రూపొందిస్తారురిజర్వ్ అటవీ ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు, ప్రస్తుతం ఉన్న జల వనరులు, జంతు ప్రదర్శనశాలలు, ఎకో టూరిజం జోన్‌లను సంరక్షిస్తారు. పర్యాటక, వ్యాపార సందర్శనల అభివృద్ధి కోసం హోటళ్లు, రిసార్టులు అభివృద్ధి చేస్తారు. మునిసిపల్ వ్యర్థాల నిర్వహణకు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఈ-వేస్ట్ డిస్పోజల్, కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ఏర్పాటుతో నగర శుభ్రత, ఆరోగ్యం మెరుగవుతుంది.ఫ్యూచర్ సిటీకి సంబంధించి ముఖ్యమైన జోన్‌లు:ఈ నగరంలో పలు రంగాలపై ప్రత్యేకమైన జోన్‌లు ఉంటాయి: అవి, కృత్రిమ మేధస్సు, జీవశాస్త్రాలు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి. ఎలక్ట్రిక్ వాహనాలు, పవర్ స్టోరేజ్. పర్యాటకం, వినోదం, సినిమా నిర్మాణం. ఆరోగ్యం, విజ్ఞాన మౌలిక సదుపాయాలుఫ్యూచర్ సిటీ ప్రత్యేకతలుభారతదేశంలోనే మొట్టమొదటి నెట్-జీరో స్మార్ట్ ఇండస్ట్రియల్ సిటీ, ఇది విద్యుత్, నీటి పునర్వినియోగం, హరిత వనాల కలయికతో అభివృద్ధి అవుతుంది. 'లివ్, లెర్న్, వర్క్, ప్లే' ఫ్రేమ్‌వర్క్‌తో నగరం రూపుదిద్దుకుంటుంది. నివాస ప్రాంతాలు, ఉద్యోగ కేంద్రాలు, విద్యాసంస్థలు, వినోద కేంద్రాలు నడిచే దూరంలో అందుబాటులో ఉంటాయి. జాతీయ ప్రదర్శన ప్రాజెక్ట్‌గా దీనిని అభివృద్ధి చేస్తారు. ఇది భారత భవిష్యత్ నగరాల నమూనాగా మారనుంది.క్లస్టర్ ఆధారిత అభివృద్ధికు అనుగుణంగా పారిశ్రామిక, విద్యా, ఆరోగ్య, పర్యాటక జోన్‌లను ట్రాన్సిట్-ఓరియెంటెడ్ కారిడార్‌లు, లాజిస్టిక్స్ హబ్‌లు కలుపుతాయి. డిజిటల్ ఫస్ట్ ప్లానింగ్తో జీఐఎస్, రియల్‌టైమ్ డ్యాష్‌బోర్డులు, బిల్డ్ నౌ వంటి వ్యవస్థల ద్వారా పారదర్శక సేవలు అందిస్తారు.గ్లోబల్ ఎలైన్‌మెంట్కు అనుగుణంగా జికా, వరల్డ్ బ్యాంక్, ంఎఎః వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రణాళికలు ఉన్నాయి.

రహదారి అభివృద్ధి ప్లాన్‌ఫ్యూచర్ సిటీకి మరింత అనుసంధానాన్ని కల్పించేందుకు కొత్త రహదారి ప్రణాళిక రూపొందించబడింది. మొత్తం పొడవు: 41.5 కి.మీ. కాగా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ (నంబర్ 1) ? ఇది ఔటర్ రింగ్ రోడ్ వద్ద రావిర్యాల ఇంటర్‌చేంజ్ (టాటా ఇంటర్‌చేంజ్) నుంచి, రీజనల్ రింగ్ రోడ్ వద్ద ఆమనగల్లు వరకు విస్తరించనుంది. ఫేజ్ 1లో రావిర్యాల నుంచి మీర్‌ఖాన్‌పేట్ వరకు 19.2 కి.మీ., ఫేజ్ 2లో భాగంగా మీర్‌ఖాన్‌పేట్ నుంచి ఆమనగల్లు వరకు 22.3 కి.మీ. వరకు గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లు వేస్తారు. ఇది ఫ్యూచర్ సిటీ పరిధిలోని పారిశ్రామిక కారిడార్‌లను కలుపుతుంది.

ఈ రోడ్ ద్వారా ాఉ-19, ఔఉ-765పై ట్రాఫిక్ తగ్గించడంతో పాటు, ఫ్యూచర్ సిటీకి ఆ రోడ్లతో వేగంగా చేరుకోవచ్చు.

# ఇప్పపువ్వు లడ్డూ ప్రత్యేకతలివే

అదిలాబాద్, ఆగస్టు 20 (న్యూస్ పల్స్)అదివాసీల పౌష్టికాహారం ఇప్పపువ్వు. ఇప్పపువ్వు ఎంతో బలాన్ని ఇస్తుంది. ఇప్పపూలతో ఎన్నో రకాల వంటకాలు తయారు చేస్తారు. మారుమూల ప్రాంతాల్లో ఇప్పపూలతో సారాను సైతం తయారు చేస్తుంటారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల్లో నెలకొన్న రక్త హీనత సమస్యను సైతం ఇప్పపువ్వు లడ్డుతో దూరం చేసేందుకు ఆదివాసీ మహిళలు ఇప్ప పువ్వు లడ్డూ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఇప్ప పువ్వు లడ్డూలను అంగన్వాడి కేంద్రాలకు, ఇతరులకు విక్రయిస్తూ స్వయం ఉపాధిని పొందుతున్నారు. ఆదివాసీల్లో నెలకొన్న రక్త హీనతను దూరం చేస్తూ, ఇప్పపువ్వు లడ్డూల ద్వారా స్వయం ఉపాధి పొందుతూ అందరికీ ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నారు ఈ ఆదివాసీ మహిళలు. ఈ ఆదివాసీ మహిళల స్వయం కృషి సేవలని అభినందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరియు పలు సంస్థలు అవార్డులను సైతం అందించారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఎక్స్ రోడ్ లో ఆదివాసి ఆహారం పేరిట ఆదివాసీ మహిళలు ఇప్పపువ్వు లడ్డు తయారీ కేంద్రాన్ని నడిపిస్తున్నారు. భీం బాయి ఆదివాసీ మహిళ సహకార సంఘం అధ్వర్యంలో ఈ లడ్డూ కేంద్రాన్ని 12 మంది ఆదివాసి మహిళలు కలిసి నడిపిస్తున్నారు. టీం లీడర్ గా కుమ్ర భాగుబాయి దీన్ని ముందుకూ తీసుకెళ్తున్నారు. గత ఐదేళ్ల కిందట అప్పటి జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ ఈ లడ్డూ కేంద్రానికీ సహకారం అందించారు. దీంతో ఆదివాసీ మహిళలు స్వయం ఉపాధినీ పొందుతూ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి మహిళలు నెలకొంటున్న రక్త హీనత సమస్యను సైతం దూరం చేస్తున్నారు. ఇప్ప పువ్వు ఈ వేసవిలో వస్తుంది. వేసవిలో లభించే ఈ ఇప్పపువ్వులను ఆదివాసి మహిళలు వేకువజామున వెదురుబుట్టలలో సేకరించి ఇంటికి తీసుకొచ్చి ఎండలో ఆరబెట్టి ఈ ఇప్ప పూలతో రక రకాల వంటకాలు తయారు చేసుకొని తింటారు. ఈ ఇప్ప పువ్వులను లడ్డు కేంద్రానికి సైతం విక్రయిస్తూ ఆదివాసీ మహిళలు ఉపాధిని సైతం పొందుతున్నారు. లడ్డు కేంద్రానికి తీసుకువచ్చిన ఈ ఇప్ప పువ్వులను ఆరబెట్టి ముందుగా నూనెలో వేయించి తీసి గ్రాండర్ లో మెత్తగా పొడి చేస్తారు. అనంతరం ఈ ఇప్పపువ్వు చూర్ణాన్ని, కొంత వేరుశనగ పల్లిలు, యాలకులు, బాదం, కాజులను కలిపి చూర్ణం చేసి బెల్లం పానకంలో కలిపి లడ్డులను తయారు చేస్తున్నారు. అనంతరం ఈ లడ్డులను ఆర్డర్లు ఉన్న చోట బాక్సులలో పెట్టి విక్రయిస్తున్నారు. రూ.400 కీలో లడ్డు విక్రిస్తున్నారు. ఈ లడ్డు తినడానికి ఎంతో కమ్మగా రుచికరంగా ఉంటుంది. ఈ రుచికరమైన ఇప్ప పువ్వు లడ్డులను తింటే మంచి బలం వస్తుంది ఆరోగ్యానికి ఎంతో బాగుంటుంది. ముఖ్యంగా మహిళలకు ఉన్న రక్త హీనత సమస్య బాగుపడుతుంది. ఈ లడ్డూ తింటే రక్తం వృద్ధి చెందుతుంది. 12 మంది మహిళా సభ్యులు కలిసి ఈ లడ్డు కేంద్రాన్ని నడిపిస్తున్నారు. భీం భాయి ఆదివాసి మహిళా సహకార సంఘం అధ్యక్షురాలు కుమ్ర భాగుబాయి ఈ లడ్డు కేంద్రాన్ని ముందుండి నడిపిస్తున్నారు. లడ్డు కేంద్రాన్ని నడిపిస్తూ ఈ ఆదివాసీ మహిళలు స్వయం ఉపాధిని పొందుతున్నారు. ఉట్నూర్ కు చెందిన ఈ ఆదివాసీ మహిళలు ఇప్ప పువ్వు లడ్డు కేంద్రాన్ని నడిపిస్తు, స్వయం ఉపాధిని పొందుతు, ఆదివాసి మహిళలలో నెలకొన్న రక్త హీనత సమస్యని దూరం చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆదివాసీ మహిళల స్వయం కృషిని అభినందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పలు సంస్థలు అవార్డులను సైతం అందించారు. 2023లో ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆది మహోత్సవ్ నేషనల్ ట్రైబల్ ఫెస్టివల్ కార్యక్రమంలో.. స్కిల్ డెవలప్మెంట్ .. ఇక్రిశాట్ మరియు జిల్లా కలెక్టర్ ఐటిడిఏ పిఓ లు అవార్డులను అందజేశారు. ఇలాగే ఈ లడ్డు కేంద్రం మరింత ముందుకు సాగాలని ఆదివాసి మహిళలు అందరికీ ఆదర్శంగా నిలవాలని అభినందించారు. ఇప్పపువ్వు లడ్డు కేంద్రంలో ప్రస్తుతం ఆర్డర్ల క్రమంలోనే లడ్డూల విక్రయం కొనసాగుతుందని ఇప్పటివరకు అంగన్వాడి కేంద్రాలకు రక్తహీనత సమస్యలపై పలువురు లడ్డులను తీసుకెళ్లడం జరుగుతుందని, ప్రభుత్వం మరింతగా ఈ లడ్డు కేంద్రాలను వ్యాపింపజేసేలా రక్తహీనత సమస్యను దూరం చేసే దిశగా ఆశ్రమ పాఠశాలలోనూ, గురుకుల పాఠశాలలోను ఈ ఇప్ప పువ్వు లడ్డులను పంపిణీ చేసే దిశగా కృషి చేయాలని, దీంతో ఆదివాసి మహిళలకూ మరింతగా ఉపాధి పెరగడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యాన్ని సైతం కాపాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనీ విద్యార్థినిలు, మహిళలలో నెలకొన్న రక్తహీనత సమస్యను దూరం చేయవచ్చని ఆదివాసీ మహిళలు కోరుతున్నారు.

# హైదరాబాద్ లో పెరగనున్న రిజిస్ట్రేషన్ ధరలు

హైదరాబాద్, ఆగస్టు 20, ) తెలంగాణలో త్వరలోనే భూముల విలువ పెరగనుంది. భూముల ధర సవరించడంలో భాగంగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ తుది కసరత్తు చేస్తోంది. ఇటీవల జరిగిన రెవెన్యూ శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి భూముల రిజిస్ట్రేషన్ ధర పెంపునకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీంతో మొదటగా కోర్ అర్బన్ రీజియన్‌లో భూముల విలువను సవరించే ప్రక్రియ దాదాపు మొదలైంది. ఈ ప్రక్రియ త్వరగా పూర్తిచేసి మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలుపుతారు. మొదటగా కోర్ అర్బన్ రీజియన్‌లో కొత్త విలువను అమల్లోకి తెస్తారని సమాచారం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుమారు ఒక సంవత్సరం విరామం తర్వాత, హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ లో చిఖ ఆస్తి రిజిస్ట్రేషన్ విలువల పునఃసమీక్షను ప్రారంభించింది. ఈ కొత్త రేట్లు 30 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల అధికారిక రిజిస్ట్రేషన్ విలువ పెరగడంతో పాటు ప్రస్తుత మార్కెట్ ధరలకు మధ్య ఉన్న వ్యత్యాసాని తగ్గించడమే రేవంత్ సర్కార్ లక్ష్యం.ఔటర్ రింగ్ రోడ్ (ాఖీఖీ) పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ రాష్ట్రంలోని స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖకు సుమారు 60 శాతం నుంచి 70 శాతం ఆదాయాన్ని అందిస్తోంది. 2021లో చివరిసారిగా రిజిస్ట్రేషన్ రేట్లు పెంచినప్పటికీ కోకాపేట్, గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రముఖ ప్రాంతాలలో ఉన్న ప్రస్తుత మార్కెట్ ధరలతో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నాయి. ఈ వ్యత్యాసంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం తగ్గడంతో పాటు రిజిస్ట్రేషన్ చేసుకునే వారు, అమ్మేవారు తక్కువ ధరలు చూపిస్తున్నారు. భూముల ధరల పునఃసమీక్షలో తీసుకున్న నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానికి సంవత్సరానికి అదనంగా ?2,000 కోట్ల నుంచి ?2,500 కోట్ల వరకు ఆదాయం తెస్తుందని అంచనా వేశారు. ఈ పెంపు అవసరమని, హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగంలో అసలు రేట్లతో బిజినెస్ జరుగుతుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. గత మూడేళు ్లగా ఐటీ, ఫైనాన్షియల్ సేవలకు డిమాండ్ పెరిగిన కారణంగా ఇళ్ల ధరలు వేగంగా పెరిగాయి. ఈ పునఃసమీక్ష భూముల రిజిస్ట్రేషన్లలో పారదర్శకత తీసుకొస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రతిపాదనకు ముందుగా డెవలపర్లు, రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన స్టేక్‌హోల్డర్లు వ్యతిరేకత వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ విలువలు పెరగడం వలన రియల్ ఎస్టేట్ డిమాండ్ తగ్గిపోతుందని ప్రభుత్వానికి తెలిపారు. కొనుగోలుదారులు అధిక ధరల వలన ఇళ్లు కొనరని కాంట్రాక్టర్లు, బిల్డర్లు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ విధంగా భూముల ధర పెరుగుదల తాత్కాలిక ప్రభావం చూపుతుందని.. పెట్టుబడులు పెరిగి రియల్ ఎస్టేట్ కు మళ్లీ బూమ్ వస్తుందని అధికారులు దీమా వ్యక్తం చేశారు.కొత్త రేట్లకు సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ త్వరలో విడుదల కానుంది. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తైన వెంటనే పెరిగిన భూముల ధర అమలు చేస్తారని అంచనా. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ మార్పు లావాదేవీల సంఖ్యపై ప్రభావం చూపినా, దీర్ఘకాలంలో మార్కెట్ రేట్లు, ప్రభుత్వ రికార్డుల మధ్య వ్యత్యాసాని తగ్గిస్తుంది. దేశంలో ముఖ్యమైన రియల్ ఎస్టేట్ బూమ్ ఉన్న నగరాలలో హైదరాబాద్ ఒకటి. నివాస, వాణిజ్య రంగాల్లో ఎప్పుడూ డిమాండ్ ఎక్కువగానే ఉంటుంది. అయితే ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించడంతో పాటు మార్కెట్లో భూమి ధరలు, రిజిస్ట్రేషన్ భూమి ధరల్లో వ్యత్యాసం తగ్గించి పారదర్శకత తీసుకురావాలని భూముల ధరల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

## మిస్ ఫైర్ అవుతున్న మర్వాడి గో బ్యాక్...

హైదరాబాద్, ఆగస్టు 20, (న్యూస్ పల్స్)ఒకప్పుడు ఉద్యమాలు ప్రజల చైతన్యంతో జరిగేవి. ప్రజలు మూకుమ్మడిగా వీధుల్లోకి వచ్చేవారు. నినాదాలు చేసే వారు. నిరసనలు చేపట్టేవారు. తమ సమస్యను పరిష్కరించుకునేవారు. ఇలాంటి ఉద్యమాలే ప్రపంచ చరిత్ర గతిని.. భారతదేశ గతిని మార్చేశాయి.నేటి కాలంలో ఉద్యమాలు మొత్తం సోషల్ మీడియా ద్వారా జరుగుతున్నాయి. అంతటి అమెరికాలో కూడా ఇటీవల కాలంలో ట్రంప్ వ్యతిరేక ఉద్యమాలు సోషల్ మీడియా వేదిక ద్వారానే పుట్టడం విశేషం. ఇవి మాత్రమే కాదు చాలా ఉద్యమాలు సోషల్ మీడియా వేదికగానే జరుగుతున్నాయి.. ఈ ఉద్యమాలు సహించని వారు టూల్ కిట్ అంటూ ఏవేవో వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ.. ఉద్యమాలు చేసే వారు ఏమాత్రం ఆగడం లేదు. పైగా రకరకాల రూపాలలో ఉద్యమాలు చేస్తూ సంచలనం సృష్టిస్తున్నారు.ప్రస్తుతం తెలంగాణలో మార్వాడి గో బ్యాక్ అనే ఉద్యమం జరుగుతోంది. ఏకంగా అమనగల్లు అనే ప్రాంతంలో బంద్ కు పిలుపు కూడా జరిగింది. ప్రభుత్వం వెంటనే అప్రమత్తం కావడంతో ఈ బంద్ ఆగిపోయింది. ఈ నేపథ్యంలో ఈ సమస్య మూలాలను ఒకసారి పరిశీలిస్తే.. నేటికీ గ్రామాల్లో కోమట్లు, స్వర్ణకారులు, ఇతర కులవృత్తుల వారు వారి వారి వ్యాపారాలు చేస్తున్నారు. మన తెలంగాణలోకి మార్వాడీలు ఎప్పటినుంచో వచ్చి ఇక్కడ వ్యాపారం చేస్తున్నారు. మొదటి నుంచి కూడా స్థానికుల వ్యాపారాలలో మార్వాడీలు వేలు పెట్టకూడదని నిబంధన ఉన్నది. అయితే అమనగల్లు ప్రాంతంలో మార్వాడీలు ఈ నిబంధన అతిక్రమించారు. దీంతో స్థానిక వ్యాపారులలో ఆగ్రహం కలిగింది.. దీంతో వారు మార్వాడీలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం మొదలుపెట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. ఇందులోకి కొన్ని శక్తులు ప్రవేశించాయి. అది కాస్త రాజకీయ రంగు పులుముకుంది. ఇది కాస్త తెలంగాణలో అశాంతిని, అభద్రతను కలగజేస్తుందని ఇంటలిజెన్స్ ద్వారా గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం వెంటనే అప్రమత్తమైంది.అమనగల్లు ప్రాంతంలో ఉన్న స్థానిక వ్యాపారులు, మార్వాడీలతో సమావేశం నిర్వహించింది. ఇద్దరి మధ్య సయోధ్య కుదిరించింది. తద్వారా సమస్య పరిష్కారమైంది.ఈ సమస్య ఇక్కడితోనే ఆగి పోయేది కాదని.. ఇంకా చాలా దూరం వెళుతుందని విశ్లేషకులు అంటున్నారు. ప్రభుత్వం ఈ సమస్యను ముగిసిపోయింది అనుకోవద్దని.. దీని మూలాలను కనుగొని పరిష్కరించే బాధ్యత తీసుకోవాలని విశ్లేషకులు అంటున్నారు.. సమస్య ప్రస్తుతం తాత్కాలికంగా పరిష్కారం మాత్రమే అయిందని.. ఇంకా అనేక రకాల రూపాలలో ఈ సమస్య తెలంగాణ ప్రాంతాన్ని ప్రభావితం చేస్తుందని రాజకీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## కర్నూలు వీకర్ సెక్షన్ కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**నేరాల నివారణకు ప్రజలు సహకరించాలి**
**అల్లర్లు.. గొడవల జోలికి వెళ్ళకండి**
**చట్టవ్యతిరేక కార్యకలపాలకు దూరంగా ఉండండి**
**కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్**



కర్నూలు, ఆగస్టు 20 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వుల మేరకు శాంతిభద్రతల పరిరక్షణపై కర్నూలు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూల్ నాల్గవ పట్టణ సిఐ విక్రమ సింహా , కర్నూలు సబ్ డివిజన్ సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది కలిసి కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీ లో బుధవారం కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రౌడీషీటర్స్, అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు. కౌన్సిలింగ్ చేశారు. ఈ సంధర్భంగా కర్నూలు డిఎస్పీ అక్కడి ప్రజలతో మాట్లాడారు. కర్నూలు పట్టణంలో రాత్రి , పగలు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఎక్కడైనా ఎవరైనా గొడవలు, దౌర్జన్యాలకు పాల్పడితే వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాల్సిన భాద్యత ప్రజలపై ఉందన్నారు. పోలీసులకు సమాచారం అందిస్తే విచారణ చేస్తామన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు పిల్లలు అలవాటు పడితే వారి భవిష్యత్తు గురించి ఆలోచించాలన్నారు. కేసుల్లో ఇరుక్కొని జీవితాలు జైలు పాలై నాశనం చేసుకుంటారన్నారు. ఎవరైనాగంజాయి,సారా వంటివి విక్రయాలు చేసినా , గొడవలు పడినా పోలీసులకు దృష్టికి తీసుకురావాల న్నారు. అందరూ బుద్దీగా జీవించాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడినా , కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్ధానిక పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లో కర్నూలు పట్టణ సిఐలు విక్రమసింహా, శ్రీధర్, శేషయ్య, పార్ధసారథి, మహేశ్వరరెడ్డి, ఎస్సైలు , సిబ్బంది పాల్గొన్నారు.

## నగర సమగ్ర ప్రగతే లక్ష్యం

**రూ.4 కోట్ల అభివృద్ధి పనులకు స్ధాయి సంఘం పచ్చజెండా**
**నగరపాలక సంస్థ మేయర్ బి.వై. రామయ్య**



కర్నూలు, ఆగస్టు 20 (శ్రీచక్ర): నగర సమగ్ర ప్రగతే లక్ష్యంగా అభివృద్ధి పనులకు నిధులు ఖర్చు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ మేయర్ బి.వై. రామయ్య అన్నారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో స్ధాయి సంఘ సమావేశం నిర్వహించారు. మొత్తం 12 తీర్మానాలు, రూ.4 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ పి.విశ్వనాథ్, సభ్యులు మునెమ్మ, షేక్ అహ్మద్, నారాయణ రెడ్డి, సాంబశివరావు, వై.వెంకటేశ్వర్లు, అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేలు, అకౌంట్స్ ఆఫీసర్ చుండి, ఎగ్జామినర్ సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్ మంజూరు బాష, సినియర్ అసిస్టెంట్ జివిఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు. ఆమోదించిన తీర్మానాలు 1. నగరంలో చెత్తాను సేకరించి గార్గేయపురం డంప్‌యార్డుకు తరలింపునకు మూడు నెలల పాటు 10 అద్దె ట్రాక్టర్లను తీసుకొనుటకు రూ.41.86 లక్షలు కేటాయించారు. 2. వీధి శునకాల కొరకు శివారు ప్రాంతాల్లో డాగ్ షెల్టర్ ఏర్పాటుకు, వాటి సంరక్షణకు అవసరమైన ఖర్చును చేయుటకు ఆమోదం తెలిపారు. 3. 27వ వార్డు శ్రీరామ కాలనీలో రూ.48.90 లక్షలతో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 4. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మూడు కేటగిరీల నాన్-పబ్లిక్ హెల్త్ వర్కర్లకు రూ.3,000 ల చొప్పున వేతన పెంపు నిధులను సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదం తెలిపారు. 5. 39వ వార్డు అంబేద్కర్ కాలనీ, సోనియా గాంధీ కాలనీల్లో రూ.36 లక్షలతో సిసి రహదారులు, డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 6. 19వ వార్డు టైపిస్ట్ కాలనీ, చంద్రశేఖర్ నగర్ నందు సిసి రోడ్డు నిర్మాణానికి రూ.25 లక్షలు కేటాయించారు. 7. 28వ వార్డు లక్ష్మిపురం నందు రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి రూ.40 లక్షలు కేటాయించారు. 8. 26వ వార్డు విఠల్ నగర్ నందు రూ.49.50 లక్షలతో సిసి రహదారి, డ్రైనేజీ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. 9. 37వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీ ట్యాంకు నుండి అశోక్ కోడుమూరు రోడ్డు వరకు పైప్‌లైన్ నిర్మాణానికి రూ.48 లక్షలు కేటాయింపు. 10. ప్రధాన కూడళ్లలో ఎల్ఈడి డిస్‌ప్లేలను ఏర్పాటుకు రూ.30 లక్షలు కేటాయించారు. 11. నగర సరిహద్దుల్లో స్వాగత ఆర్చుల ఏర్పాటుకు రూ.30 లక్షలు కేటాయించారు. 12. 50వ వార్డు సంకల్ బాగ్ నందు వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి రూ.49.95 లక్షలు కేటాయించారు.

**సర్వే కు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవు**
**జాయింట్ ఎల్పీఎం లను త్వరితగతిన పరిష్కరించాలి**
**ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు జాప్యం లేకుండా ప్రయోజనాలు కల్పించాలి**
**ఇళ్ళ పట్టాలకు భూమిని గుర్తించండి×జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




కర్నూలు, ఆగస్టు 20 (శ్రీచక్ర): అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం లో సబ్ కలెక్టర్, ఆర్డీవో లు, తహసీల్దార్ లు, మండల సర్వేయర్ లు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ లతో పలు రెవెన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కి వచ్చే అర్జీలలో 80 నుండి 85 శాతం వరకు రెవెన్యూ శాఖకు సంబంధించిన అర్జీలే ఉంటాయన్నారు..ఇందులో ప్రధానంగా రీ సర్వే సమస్యలతో పాటు, సర్వేయర్ లు ఫీల్డ్ కు వెళ్లడం లేదని, చెప్పకుండా సర్వే చేస్తున్నారని, సర్వే చేసేందుకు డబ్బులు అడుగుతున్నారని సర్వేయర్లపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అలాగే ఐవీఆర్ఎస్ లో కూడా ప్రజల నుండి నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వస్తుందన్నారు..ఇప్పటికే 4,5 సార్లు చెప్పాము, ఇకపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు ప్రజలతో ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు, పరిష్కారం సంతృప్తిగా ఉందా, ఎండార్స్మెంట్ ఇస్తున్నారా లాంటి అంశాలపై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ సేకరిస్తున్నారన్నారు. ఆర్డీఓ, కర్నూలు కార్యాలయం, సి.బెళగల్, గోనెగండ్ల, కోడుమూరు తహశీల్దార్ ల కార్యాలయాల పై ప్రజల నుండి వ్యతిరేక స్పందన వచ్చిందన్నారు. ఈ విధంగా ఎందుకు నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చింది అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు..అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఆడిట్ చేసే సమయంలో ఎండార్స్మెంట్ ఇవ్వకుండా అర్జీలను క్లోజ్ చేసినట్లు గమనిస్తే, వారిపై నివేదిక పంపాలని, తదనుగుణంగా మండలాల్లో సోమవారం రోజున నిర్వహించే గ్రీవెన్స్ లో యావరేజ్ గా 2, 3 అర్జీలు వస్తాయని, వాటిని ఆన్లైన్ లో రిజిస్టర్ చేసి సరైన ఎండార్స్మెంట్ ఇవ్వకుండా ఉంటే ఎలా అని కలెక్టర్ తహసిల్దార్ లను ప్రశ్నించారు?? వచ్చే వారం నుండి ఐ వి ఆర్ ఎస్ లో ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఇప్పటినుండి ప్రతి శుక్రవారం నిర్దేశించిన మండలంలో గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమం గురించి ప్రజలకు తెలిసేలా టామ్ టామ్ వేయించాలన్నారు.. అలాగే పత్రికా ప్రకటన ద్వారా కూడా తెలియచేయాలన్నారు.ఈ సందర్భంగా అర్జీలకు ఏ విధంగా ఎండార్స్మెంట్ లు ఇచ్చారు పరిశీలించడం జరుగుతుందన్నారు. అలాగే ఆరోజు అర్జీలకు సంబంధించిన పిటిషన్ దారులను కూడా పిలిపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ఓఆర్ అప్పీల్ లకు సంబంధించి గత రెండు నెలలో ఎన్ని అప్పీల్ లు పరిష్కరించారని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆరా తీశారు. కేవలం 4, 5 కేసులు పరిష్కరిస్తే సరిపోదని, ప్రతి శనివారం రెవెన్యూ కోర్టు నిర్వహించుకుని, ఆర్ఓఆర్ హియరింగ్ కేసులు పరిష్కరించాలని నెలకు కనీసం 20 కేసులు పరిష్కరించకపోతే సంబంధిత అర్జీలు పిజిఆర్ఎస్ లో వస్తూనే ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ మెమో లు, జీఓ లు, సర్క్యులర్ లు, ప్రొసీడింగ్ లు, కార్యాలయ ఉత్తర ప్రత్యుత్తరాలు అన్నీ ఈటీపిఎస్ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కోడుమూరు, మంత్రాలయం, పెద్ద కడుబూరు, సి.బెళగల్ మండలాలు చాలా వెనుకబడి ఉన్నారన్నారు.. 10 మందిని కలిపి ఒక టీం గా ఏర్పాటు చేసి ఫైల్స్ అప్లోడ్ చేయడంలో పురోగతి తీసుకొని రావాలన్నారు. జాయింట్ ఎల్పీఎం కు సంబంధించి పరిష్కార ప్రక్రియ నిదానంగా జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ అంశం పై సిసిఎల్ఏ సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు..ఈ ప్రక్రియ ను డ్రైవ్ మోడ్ లో చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రక్రియకు సంబంధించి గవర్నమెంట్ ల్యాండ్ ఎంత, పట్టా భూమి ఎంత, జెన్యూన్ గా ఎన్ని చేయాలి, వాటికి అప్లికేషన్స్ తీసుకున్నారా అన్న విషయాలపై కలెక్టర్ సమీక్షించారు.. చేయాల్సిన కేసులకు సంబంధించి వీఆర్వో, విలేజ్ సర్వేయర్లతో ద్వారా దరఖాస్తులను పెట్టించాలని కలెక్టర్ ఆదేశించారు. సెప్టెంబర్ ఆఖరిలోపు ఈ ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీవోలను ఆదేశించారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ఇనాం నుండి పట్టాకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ ను జాగ్రత్తగా చదివి, జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. పట్టాదారు పాస్ బుక్ లు ఇచ్చే ముందు ప్రతి ఎంట్రీ చెక్ చేసుకున్న తర్వాతే పాస్ బుక్ లను ఇవ్వాలని కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు.చెక్ లిస్ట్ ప్రకారం అన్ని ఎంట్రీ లు ఉన్నాయా లేదా అని పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి హత్య అత్యాచారం లాంటి కేసుల్లో ఉద్యోగం తో పాటు, పెన్షన్, భూమి, ఇంటి స్థలం ఇవ్వాల్సి ఉంటుందన్నారు.. ఉద్యోగాలు ఇచ్చామని, పెన్షన్లు,ఇంటి స్థలం, భూమి ఇవ్వడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని కలెక్టర్ తహసీల్దార్లు ప్రశ్నించారు.. ఈ అంశాన్ని మానవతా కోణంలో చూడాలని, ప్రతిపాదనలు పంపడంలో ఆలస్యం చేస్తే బాధితులకు నష్టం కలుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఇందుకు సంబంధించి రెండు రోజులోపు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు. అలాగే బాధితులకు ఉద్యోగం ఇచ్చిన తర్వాత కాస్ట్ వెరిఫికేషన్ అంశంలో కూడా జాప్యం చేయకూడదని, కొన్ని శాఖల్లో కాస్ట్ వెరిఫికేషన్ పూర్తి ఐతే తప్ప ఉద్యోగం లో చేర్చుకోరని కలెక్టర్ తెలిపారు..కాబట్టి వెంటనే కాస్ట్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..22 ఏ కేసులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. హౌసింగ్ ఫర్ ఆల్ కింద ఇంటి పట్టాల కొరకు ఆన్లైన్ లో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి ఆయా గ్రామాల్లోభూమిని గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఇప్పటికే ఉన్న లే ఔట్ లలో ఖాళీగా ఉంటే సరిపోతుందా పరిశీలించాలన్నారు.. అదనంగా కావలసి వస్తే ప్రభుత్వ భూమి ఉంటే గుర్తించాలని, లేకపోతే ల్యాండ్ ఎక్విజిషన్ కు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను అర్హత కూడా పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పత్తికొండ, కర్నూలు డివిజన్ లలో దరఖాస్తు అర్హత ఉండీ, దరఖాస్తు చేసుకొని వారికి ఆన్లైన్లో దరఖాస్తు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను ఆదేశించారు. రెగ్యులరైజేషన్ స్కీం కింద అభ్యంతరాలు లేని ఆక్రమణలను క్రమబద్ధీకరించాలని, ఇవి పెండింగ్లో ఉండకూడదని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డిఓ లను ఆదేశించారు. పలు ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి ల్యాండ్ అలియనేషన్ పెండింగ్ లేకుండా భూమిని కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే వివిధ ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియ కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు. భూ సేకరణలో అలసత్వం వహించకూడదన్నారు. అదే విధంగా కోర్టు కేసులలో నిర్లక్ష్యం వహించకూడదని, వెంటనే స్పందించి కౌంటర్ లు వేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ఏడాది స్పెషల్ సమ్మరీ రివిజన్ కి బదులుగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఉంటుందన్నారు..బదిలీలు జరిగిన నేపథ్యంలో అన్ని చోట్ల బిఎల్ఓ లను నియమించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈఆర్వో, ఏ ఈఆర్ ఓ లను ఆదేశించారు..అలాగే బి ఎల్ వో ల నియామక వివరాలను ఈఆర్ఓ నెట్లో అప్డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 1200 మంది కంటే ఓటర్లు ఎక్కువగా ఉంటే కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, వాటికి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఫార్మ్లు ను త్వరితగతిన డిస్పోస్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అజయ్ కుమార్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్ లు, మండల సర్వేయర్ లు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు..


## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

శ్రీశైలం ఆగస్టు 20 (శ్రీచక్ర))లోక కల్యాణం కోసం దేవస్థానం బుధవారం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.



## మల్లన్న హుండీ ఆదాయము

శ్రీశైలం ఆగస్టు 20 (శ్రీ చక్ర ): శ్రీశైల మహక్షత్రం మల్లన్న హుండీ లెక్కింపు బుధవారం నాడు ఆలయ కార్యనిర్మాణ అధికారి ఎం.శ్రీనివాస రావు పర్యవేక్షణలో లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.4,51,62,522 / - నగదు రాబడిగా లభించింది.కాగా ఈ హుండీల రాబడి భక్తులు గత 27 రోజులలో(24.07.2025నుండి19.08.2025వరకు) సమ ర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 164 గ్రాముల 500 మిల్లీగ్రా ముల బంగారు, 5 కేజీల 840 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 598? యుఎస్ఏ డాలర్లు, 100 మ్యాజిలాండ్ డాలర్లు, 100- సింగపూర్ డాలర్లు,10?ఇంగ్లాండు ఫౌండ్స్, 100 - ఈరోస్, 300- ఓమన్ బైసా, 20- కెనడా డాలర్లు.1-కువైట్ దినార్, 115- సౌదీ అరేబియా రియాల్స్, 102 కత్తార్ రియాల్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కిం పులో కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీ నివాస రావు,డిప్యూటీ కార్యనిర్వహణాధి కారిణి ఆర్.రమ ణమ్మ, పలు విభా గాల శివసే తదిత రులు పాల్గొ న్నారు.






## చెందోడు టీడీపీ కార్యకర్త కు ఎమ్మెల్యే పరామర్శ



కోట ఆగస్థు 20 (శ్రీ చక్ర): : కోట మండలం చెందోడు గ్రామం నందు ఇటీవలన స్వర్గస్తులైన టీడీపీ పార్టీ కార్యకర్త,బూత్ కన్వీనర్ ధనంజయ మాతృమూర్తి చిత్రపటానికి గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పూలమాల వేసి నివలార్పించి కుటుంభ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కోట టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు పలగాటి భాస్కర్ రెడ్డి తిరుపతి పార్లమెంటు ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ జిలీల్ అహ్మద్, తిరుపతి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కోకర్ల మధు యాదవ్, బందెల రఘురామయ్య,మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి ఎంపీటీసీ దారా సురేష్ చల్లా సురేష్, మాజీ ఎంపీటీసీ బాలసుబ్రమణ్యం పల్లె మల్లో వెంకట కృష్ణారెడ్డి, పల్లి మల్లు రఘునాథ్ రెడ్డి,, పుచ్చలపల్లి సుధాకర్ రెడ్డి, మొగిలిగుంట వెంకటేశ్వర్లు, తదితర టిడిపి నాయకులు ఉన్నారు.

## చిట్టేడు లో శ్రీ రాజేశ్వరి దేవాలయంలో భూమి పూజ...,

కోట ఆగస్థు 20 (శ్రీ చక్ర ): కోట మండలం చిట్టేడు గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ప్రాంగణంలో బుధవారం శ్రీ రాజరాజేశ్వరి దేవాలయమునకు శ్రీ చిదానంద స్వామి వారి చేత భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని విరాళాలు ఇవ్వవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో నాగ శక్తి పీఠ చిదానంద స్వామి,గ్రామస్థులుగా రాజారత్నం, కృష్ణపట్నం సుధాకర్,ఈగ రమణయ్య, దుప్పల మోహన్,శ్రీరామ్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## రికార్డులు,బిల్లులు సమర్పించి పంచాయతీ ఆడిటింగ్ పూర్తి చేసుకోండి

**పంచాయతీ సెక్రటరీ సమావేశంలో ఎంపీడీవో త్రివిక్రమరావు**



సత్యవేడు,ఆగస్టు 20(శ్రీచక్ర):ఆడిటింగ్ అధికార బృందానికి పంచాయతీ ఆదాయ వ్యయాలకు సంబంధించి రికార్డులు,బిల్లులను సమర్పించి ఆడిటింగ్ పూర్తి చేసుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంపీడీవో త్రివిక్రమరావు కోరారు.బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆడిటింగ్ అధికారుల బృందంతో కలిసి ఆయన ఆడిటింగ్ పై పంచాయతీ సెక్రటరీలకు పలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంపీడీవో త్రివిక్రమరావు మాట్లాడుతూ 2024- 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆడిటింగ్ జరుగుతుందన్నారు.ప్రతి పంచాయతీకి వివిధ పద్దుల కింద ప్రభుత్వం మంజూరు చేసిన నిధులకు సంబంధించిన ఆదాయ వ్యయాలను ఆడిటింగ్ అధికార బృందం పరిశీలన జరుగుతుందన్నారు.అందువల్ల ప్రతి పంచాయతీ సెక్రటరీ సంబంధించిన రికార్డులు,బిల్లులను సమర్పించి ఆడిటింగ్ పూర్తి చేసుకోవాలన్నారు.ఇంతకు మునుపు పని చేసిన పంచాయతీ సెక్రెటరీ నుంచి ఇందుకు సంబంధించిన బిల్లులను సేకరించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆడిటింగ్ పూర్తవడానికి సహకరించాలన్నారు.కాగా మండల పరిషత్ నిధుల ఆదాయ,వ్యయాల సంబంధించిన ఆడిటింగ్తో పాటు 28 పంచాయతీల ఆడిటింగ్ నిర్వహించడానికి ఆడిటింగ్ బృందం సమాయత్తమయ్యారు.ఈ నేపథ్యంలో జిల్లా అసిస్టెంట్ ఆడిటింగ్ అధికారి రామకృష్ణంరాజు, సీనియర్ ఆడిటర్లు సాయిశంకర్ అయ్యప్ప, పార్వతి తదితరుల బృందం బుధవారం నుంచే ఆడిటింగ్ ప్రారంభమయ్యాయి.ఈ సమావేశంలో మండలంలోని పలు పంచాయతీల పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలకు 'మార్గదర్శి'గా కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి,ఆగస్టు 20(శ్రీచక్ర):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఏడు బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని ఆదర్శంగా నిలిచారు. పేదలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను నిలపాలని ఉద్దేశ్యంతో చేపట్టిన పి4 కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య భాగస్వాములై నిరుపేదలైన ఏడు కుటుంబాలకు అండగా నిలబడుతున్నారు. బుధవారం ఆ కుటుంబ సభ్యులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి వివరాలు తెలుసుకుని చలించిపోయారు. ఓ చిన్నారికి తండ్రి, తల్లి లేకపోవడం తెలుసుకుని, మీ కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు లేని చిన్నారికి విద్యను, తండ్రి లేని ఇద్దరు పిల్లలకు, తండ్రి లేని మరో బాలికకు విద్యను, అందిస్తానని హామీ ఇచ్చారు. ఇల్లు లేని ఓ కుటుంబానికి ఇల్లు ఇప్పిస్తానని,జీవనోపాధికోసంఒకరికితోపుబండి,కిరాణాషాపు పెట్టుకునేందుకు తను ఆర్థికంగా సాయం అందించేందుకు కమిషనర్ ఎన్.మౌర్య అంగీకరించారు. ఇందుకు బంగారు కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశారు. నగరంలోని పేదలను (బంగారు కుటుంబాలు) ఏదో విధంగా సాయం చేసేందుకు మార్గదర్శకులు ముందుకు రావాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

## గత సార్వత్రిక ఎన్నికలలో ఎక్కువ సమయం ఓటింగ్ కొనసాగిన పోలింగ్ స్టేషన్లను వెంటనే గుర్తించాలి

**అవసరమైన చోట అదనపు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**



భీమవరం ఆగస్టు 20 శ్రీ చక్ర జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటర్ల జాబితా సవరణ, అదనపు పోలింగ్ స్టేషన్ల గుర్తింపు, తదితర అంశాలపై బుధవారం చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో కొన్ని పోలింగ్ స్టేషన్ల నందు ఎక్కువ సమయం పోలింగ్ ను నిర్వహించాల్సి వచ్చిందని, ఇటువంటి విషయాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పోలింగ్ ఎక్కువ సమయం జరిగిన పోలింగ్ స్టేషన్లను గుర్తించి, ఎక్కువ సమయం పట్టడానికి గల కారణాలను విశ్లేషించడంతోపాటు, అవసరమైనచోట అదనపు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణలో తప్పొప్పులకు తావు లేకుండా ఎప్పటికప్పుడు ఫారం - 6, 7, 8 క్లెయిమ్ లను పరిష్కరించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు యువతకు ఓటు హక్కుపై అవగాహన కల్పించుటతోపాటు, ఓటు హక్కు నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఇన్చార్జి ఎలక్షన్ సూపరింటెండెంట్ మద్రాపు సన్యాసిరావు, టిడిపి ప్రతినిధి మరపట్ల శ్యాంబాబు, బిజెపి ప్రతినిధి కే.రవికుమార్, సిపిఎం ప్రతినిధులు జేవిఎన్ గోపాలన్, కె.గోపాలన్, జె.ఎస్.పి ప్రతినిధి జై శివ పాల్గొన్నారు

# హాయ్ సాయి బాగున్నావా...!

**వైయస్సార్సీపి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని కలిసిన చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి...,**





కోట ఆగస్థు 20 (శ్రీ చక్ర): వైఎస్ఆర్సిపి మాజీ మంత్రి కాకాణి.గోవర్ధన్ రెడ్డిని వైఎస్ఆర్సిపి గూడూరు నియోజకవర్గం విద్యార్థి విభాగం యువ నాయకులు చిల్లకూరు.సాయి ప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బుధవారం మాజీ మంత్రి కాకాణి.గోవర్ధన్ రెడ్డి జైలు నుంచి విడుదలైన సందర్భంగా చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం మాజీ మంత్రి కాకాణి.గోవర్ధన్ రెడ్డి సాయి బాగున్నావా అని పలకరించినట్లు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి తెలియజేశారు.అక్రమ మద్యం పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపినప్పటికీ ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నీతి నిజాయితీగా కడిగిన ముత్యంలా జైలు నుండి బయటకు రావడం జరిగిందని,తద్వారా విచారణలో నిజ నిజాలు నిరూపణ అయిందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించి, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి నాయకులపై ఎన్ని కుయుక్తులు పన్నిన రాష్ట్రంలో ఉండే ప్రజల నాడి వైయస్ జగన్మోహన్ రెడ్డి పైనే మక్కువ చూపిస్తున్నారన్నారు.దీనికి నిదర్శనం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎక్కడికి వచ్చినా తక్షణమే తండోపాతండాలుగా అభిమానాన్ని పంచుకోవడానికి జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ చుట్టూ సిద్ధమైపోతున్నారు. ఇటీవలన నెల్లూరుకు కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శించడానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రావడం తెలిసి పోలీసులు ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ప్రజలను ఆపలేక విఫలమై పోవడం అందరికీ తెలిసిందేనని చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు.అదేవిధంగా ఇటీవలన భీమవరం,బుగ్గన కుమారుడి వివాహ రిసెప్షన్,కర్నూలు, అమర్నాథ్ రెడ్డి ఫ్యామిలీ రిసెప్షన్,రాజమండ్రిలో కూడా భారీ సంఖ్యలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ ని చుట్టుముట్టి స్వాగతం పలుకుతున్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీతకు ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ఘనంగా సన్మానం




కుబీర్, ఆగస్టు 20(శ్రీచక్ర): సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హైదరాబాద్ లోని తెలంగాణా సారస్వత పరిషత్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర సమాచార హక్కు విభాగం చైర్మన్ డా. సాప పండారికి డా. బి. ఆర్. అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డును తెలంగాణా భూ ధరణి సభ్యులు, ప్రముఖ న్యాయవాది భూమి సునీల్ కుమార్, దళిత రత్న ఎస్. రాజు, ప్రముఖ హిప్నో థెరపిస్ట్, కౌన్సిలింగ్ సైకాలాజిస్ట్ డా. హిప్నో పద్మా కమలాకర్, చేతులమీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సాప పండారి మాట్లాడుతూ తనకు అవార్డు వచ్చిన సందర్భంగా ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవర్ రామరావు పటేల్ సత్కరించారని తెలిపారు. ఎమ్మెల్యే రామరావు పటేల్ మాట్లాడుతూ ఇలాంటి సామాజిక సేవకులు ఉండడం వల్లనే, ప్రశ్నించే గొంతుకలు ఉండడం వల్లనే సమస్యలు అనేవి తీరే అవకాశాలు ఉంటాయని, పేదలకు, సామాన్యులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదేవిధంగా మునుముందు మరెన్నో అ2వార్డులు అందుకోవాలని తెలియజేశారు. సాప పండరి కూతురు సాప ధరణిశ్రీ కి శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ ఆశీస్సులు అందించారు. గ్రామాలలో పలు అక్రమాల గురించి వెలికి తీయడం, సమాధానాలు రాబట్టడం, ఓటు హక్కు పై అవగాహన సదస్సులు కల్పించడం, బాల్యవివాహాలపై అవగాహన సదస్సులు కల్పించడం, కులమత రహిత సమ సమాజం కోసం ప్రయత్నించడం లాంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్లనే ఇంతటి గొప్ప అవార్డు దక్కిందన్నారు. సామాన్యులు నిర్భాగ్యులకు, ఆరోగ్యపరంగా సమస్యలు ఉంటే పలు ఆసుపత్రిలోకి తీసుకువెళ్లి దగ్గరుండి చూపించడం, మత్తుకు యువత చిత్తు కావద్దు అనే ఆలోచనతో పలు విద్యాసంస్థలలో అవగాహన సదస్సులు నిర్వహించడమే కాకుండా, గ్రామాలలో భారీ ర్యాలీలు నిర్వహించి ప్రజలలో చైతన్యం కలిగించడం జరిగిందన్నారు. గ్రామంలో ఉన్న పలు కీలక సమస్యలను, పరిష్కరించడంలో తనదైన శైలిలో ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. స్మశాన వాటిక లో ఉన్న పలు సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, సమస్యలను నివారించడం, గ్రామంలో బస్టాండు నందు మలమూత్ర విసర్జన గదులు లేకపోవడంతో, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆర్ఎం గారి వద్దకు తీసుకువెళ్లి, మల్ల మూత్ర విసర్జన గదులను ప్రారంభించడం, టి ఎస్ ఆర్ టి సి బస్టాండు ప్రాంగణం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడం, బ్యాంకులలో దళారుల మోసాల గురించి ప్రశ్నించడం వాటిని అరికట్టడం లాంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం డా. కొప్పుల విజయ్ కుమార్ అడుగుజాడల్లో సామాజిక సేవలో ముందుకు వెళుతున్నామని తెలిపారు. నేడు ఇంతటి గొప్ప అవార్డు రావడంతో తనపై ఇంకా భాద్యత పెరిగిందని అన్నారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి

**తిరుపతి, విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, అనంతపురములలో స్పోక్ లను వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి**




తిరుపతి,ఆగస్టు 20(శ్రీచక్ర):అమరావతి కేంద్రంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించడంతో పాటు వర్చువల్ గా తిరుపతి, విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, అనంతపురములలో ఏర్పాటు చేసిన ఐదు స్పోక్స్ కేంద్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుప్రారంభించారు.బుధవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజిటల్ టెక్నాలజీస్ (ఐఐడిటీ) నందు ఏర్పాటు చేసిన తిరుపతి, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ,తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్లు ఆచార్య అప్పారావు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశి లతో కలిసి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ,జ్యోతి ప్రజ్వలన అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్ ప్రాంగణంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ముఖ్య ఆహ్వానితులు తిలకించారు. అనంతరం ఐదు స్పోక్స్ కేంద్రాలలో కార్యక్రమానికి హాజరైన వారు ఆవిష్కరణ ఆంధ్ర ప్రతిజ్ఞను చేశారు.ఈ సందర్భంగా మీడియాతో శ్రీ కాళహస్తి ఎం.ఎల్.ఏ బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి మాట్లాడుతూ.. నేడు ఎన్.డి ఏ ప్రభుత్వం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఇది యువ పారిశ్రామికులు మరియు తమ స్వంత స్టార్టప్ వ్యాపారం మొదలు పెట్టాలనుకునేవారికి అద్భుతమైన అవకాశమన్నారు.ఎవరైనా మంచి ఆలోచనలు కలిగి, ఉత్సాహం ఉన్న వారు ఒక మార్గదర్శకత కోసం, మంచి కారణం కోసం వేచి చూస్తున్న వారి కోసం ఈ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ గొప్ప అవకాశంగా మారుతుందన్నారు. గడిచిన 24 గంటల్లో 1,60,000 మంది యువకులు తమ కంపెనీలు స్టార్ట్ చేసేందుకు రిజిస్టర్ చేసుకున్నారన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్‌లో కొత్త వరల్డ్ రికార్డ్ గా మారిందన్నారు. తాను చంద్రబాబు గురించి వినగానే తనకు ఒక ఆలోచన వచ్చిందని, కష్టపడి చదివి ఏదో ఒకటి అవ్వాలని కోరుకునే ప్రతి యువతీ యువకులకు ఇది మంచి అవకాశం అన్నారు. ఈ హబ్ ద్వారా రతన్ టాటా ఎప్పటికీ అందరి మదిలో చిరస్థాయి గా నిలచిపోతారన్నారు. నేడు ఒకేసారి ఐదు చోట్ల రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్స్ కేంద్రాలను మొదలు పెట్టారన్నారు. ఆ ఐది0టిలో ఒకటి తిరుపతి కావడం తనకు చాలా గర్వకారణంగా ఉ ందన్నారు. అలాగే, ప్రతి ఎంట్రప్రెన్యూర్‌కి కూడా ఒక లక్ష్యం ఉ ంటుందన్నారు. విజన్ 2020 అని ముఖ్యమంత్రి అన్నప్పుడు అందరు నవ్వుకున్నారని, అది సాకారం అయ్యాక ముఖ్య మంత్రి ముందు చూపు ఏమిటో అందరికి తెలిసిందని, అదే క్రమంలో నేడు విజన్ - 2047 ను మన ముందుకు తెచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి దూరదృష్టి ఉ న్న నాయకుడన్నారు.ఆయన ఎప్పుడూ యువ వ్యాపారులను సరైన దారిలో నడిపే వ్యక్తిగా ముందుంటారన్నారు.జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ...నేడు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మరియు స్పోక్స్ కేంద్రాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రారంభించారన్నారు. ఇది ఇన్నోవేషన్ మరియు ఇన్క్యుబేషన్ కోసం హబ్ అండ్ స్పోక్ మోడల్. హబ్ అమరావతిలో ఉంటుందని, రాష్ట్రంలో విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, అనంతపురం, తిరుపతి లలో ఐదు స్పోక్స్ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ప్రతి స్పోక్ కేంద్రంలో ఒక లీడ్ పార్ట్నర్ ఉ ంటారని,తిరుపతికి అదాని లీడ్ పార్ట్నర్ అన్నారు. వారితో పాటు మరో రెండు కంపెనీలైన నవయుగ, అమర్ రాజా లు కూడా లీడ్ పార్ట్నర్ లుగా ,ఇవి కాకుండా నాలెడ్జ్ పార్ట్నర్ గా ఐ.ఐ.టిఉందన్నారు. ఇది ప్రభుత్వ, కార్పొరేట్ మరియు అండ్ అకడమిక్ రంగాల సమ్మేలనమన్నారు. అందరం కలిస్తేనే ఇన్నోవేషన్ సాధ్యం అని, ఒక్క సెక్టార్ మాత్రమే కాదు, మనమందరం కలిసి పనిచేస్తేనే కొత్త ఆలోచనలు వెలువడతాయన్నారు. దేశంలోనే తొలిసారిగా ఒక వినూత్నమైన మోడల్ ను రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రారంబిస్తూ దేశంలోనే జాతీయ సంపన్నుడు గా పేరుగాంచిన రతన్ టాటా పేరు తో ఈ హబ్ ను ప్రారంభించారన్నారు.టాటా సన్స్ ప్రధాన భాగస్వామి గా, పెద్ద పరిశ్రమలు జ్ఞాన భాగస్వాములుగా ఉన్నారన్నారు. తిరుపతి జ్ఞాన నగరం అని ఇక్కడ ఐ.ఐ.టి, ఐసర్, మహిళా విశ్వవిద్యాలయం,ఎస్వి విశ్వవిద్యాలయం, వెటర్నరీ విశ్వవిద్యాలయం,ఐఐఐటి, క్రియా విశ్వవిద్యాలయం, మోహన్ బాబు యూనివర్సిటీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ, సంస్కృత యూనివర్సిటీ ఇలా 14 జాతీయ, రాష్ట్ర యూనివర్సిటీలున్నాయన్నారు. ఒకవైపు అకడమిక్ యూనివర్సిటీలున్నా, ఇంకో వైపు ఇండస్ట్రీ పరంగా చూస్తే శ్రీసిటీ, నాయుడుపేట పార్క్ లాంటివి అద్భుతమైన ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయన్నారు. రౌత్ సురమాల వస్తున్నదని అలాగే కృష్ణపట్నం పోర్టు వద్ద క్రిస్ సిటీ ఉందని, ఇక్కడ ఒక ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్ 1 మరియు 2 ఉన్నాయన్నారు. ఇలా చూస్తే, మంచి ఇండస్ట్రీ వాతావరణం ఉందని. నిజానికి, మన జిల్లా జీడీపీలో కూడా 45% ఇండస్ట్రీ నుండి వస్తుందన్నారు. ఎవ్వరికైనా ఎంట్రప్రెన్యూర్ అవ్వడానికి గొప్ప అవకాశం ఉందిని,ముఖ్య మంత్రి ఇచ్చిన పిలుపు మేరకు ఒక్క కుటుంబానికి ఒక ఎంట్రప్రెన్యూర్ రావాలని, ప్రతి కుటుంబంలో ఒక ఎంట్రప్రెన్యూర్ తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. 30 ఏళ్ల క్రితం, ఆయన ప్రతి ఇంట్లో ఒకరు ఐటీ రంగంలో ఉండాలని పిలిచారని ఇప్పుడు, దాదాపు ప్రతి ఇంట్లో ఒకరు ఐటీ రంగంలో ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి చాలా మంది విదేశాల్లో కూడా స్థిరపడ్డారన్నారు. వారి ద్వారా సంపద కూడా ఏర్పడిందన్నారు. 2047కి ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త ఉండాలన్నదే ప్రధాన లక్ష్యం అన్నారు. ఇది మంచి, ప్రత్యేకమైన, క్రియేటివ్ మోడల్ అని పరిశ్రమ భాగస్వాములన్నింటి సహకారంతో ఈ కేంద్రాలను ముఖ్యమంత్రి రూపొందించారన్నారు. యాజమాన్యాలు స్కిల్ డెవలప్‌మెంట్ చేయొచ్చు, ఉద్యోగాలు సృష్టించొచ్చు, అవసరమైన ప్రతిదీ ఈ స్పోక్స్ లో ఉందన్నారు.తిరుపతి జిల్లాతో పాటు చిత్తూరు జిల్లా కలెక్టర్ మీడియా ద్వారా పిలుపునిచ్చారు. ⌐ లిమిటెడ్, పల్పియో జ్యూస్ సంస్థల స్టాల్స్ లను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ట్రైనీ కలెక్టర్‌తదితరులు పరిశీలించారు.

## శ్రీ శ్రీ మావుళ్ళమ్మ ఆలయ వద్ద ఈనెల 22 న అనగా శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

-ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్.



భీమవరం ఆగస్టు 20( శ్రీ చక్ర )పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణం లో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఆరాధ్యదైవం శ్రీ మావుళ ్ళమ్మ అమ్మవారి దేవస్థానం నం దు.. ఈ సంవత్సరం ప్రత్యేకంగా శ్రావణ మాసం 5 శుక్రవారములు వచ్చిన సందర్భంగా భక్తుల కోరిక మేరకు 5 వ శుక్రవారం కూడ సామూహిక వరలక్ష్మి వ్రతములు నిర్వహించబడునని ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ బుధవారం తెలియచేసినారు.ఈ వ్రతములు 600 మంది భక్తులకు మాత్రమే నిర్వహించబడునని మరియు మొదట వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యతగా అవకాశం కల్పించబడుచున్నందున.. ఈ వరలక్ష్మి వ్రతం చేసుకోదలచిన మహిళా భక్తులు శ్రీ అమ్మవారు సన్నిధిలో ఉ దయం 7.00 గంటలకు ముందు హాజరుకావాలని ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలియచేసినారు.

## అశ్వని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారిణి డాక్టర్. జి. గీతాబాయి





భీమవరం: ఆగస్టు 20, (శ్రీ చక్ర)పశ్చిమగోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జి గీతాబాయి బుధవారం ఆకివీడు లోని అశ్వని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది . ఈ తనిఖీలలో ఏపీఎంసిఇ చట్ట పరిధిలో నిబంధనలు పాటించుచున్నది లేనిది పరిశీలించి ఆసుపత్రులు రికార్డులు పరిశీలించడం జరిగినది. అదేవిధంగా పి సి పి ఎన్ డి టి చట్ట పరిధిలో కొత్తగా ఈ ఆసుపత్రి నందు స్కానింగ్ సేవలు అనుమతులు కొరకు దరఖాస్తు చేసుకున్న సందర్భంగా అక్కడ నిబంధనలు మేరకు ఏర్పాట్లు చేసినది లేనిది పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగినది. ఏవరైనా లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ సెంటర్లను సీజ్ చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.ప్రైవేటు ఆసుపత్రులలో నిర్వహణ రుసుము చార్ట్ ప్రదర్శించాలి అని ఆంధ్రప్రదేశ్ అల్లోపతిక్ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం పరిధిలో నియమ నిబంధనలు అందరూ పాటించాలని ఆదేశించారు.

## తిరుపతి వేదికగా అమరావతి ఛాంపియన్ షిప్ ఈనెల 24, 25, 26వ తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీలు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు వెల్లడి




తిరుపతి, ఆగస్టు 20(శ్రీచక్ర):తిరుపతిలో ఈనెల 24, 25, 26వ తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమరావతి ఛాంపియన్‌షిప్-2025 పేరుతో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 29న జరగనున్న నేషనల్ స్పోర్ట్స్ డేలో భాగంగా రాష్ట్రస్థాయి పోటీలకు తిరుపతి ఆతిథ్యమిస్తుందని తెలియజేశారు. జిల్లా స్థాయి, జోనల్ స్థాయిలో గెలుపొం దిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు చేరుకున్నారని వివరించారు. రాష్ట్రస్థాయిలో హాకీ, బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, ఖోఖో, కబడ్డీ, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, అథ్లెటిక్స్, ఆర్చరీ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పోటీల్లో 2వేల మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. క్రీడాశాఖామంత్రి రాంప్రసాద్ రెడ్డి, క్రీడాశాఖ ఉన్నతాధికారులు హాజరవనున్నట్లు పేర్కొన్నారు. 29వ తేదీన విశాఖపట్టణంలో జరిగే నేషనల్ స్పోర్ట్స్ డేకు సీఎం చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా విచ్చేస్తారని, రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు సీఎం చేతులు మీదుగా నగదు ప్రోత్సాహకాలు, పతకాలు అందజేస్తామని స్పష్టం చేశారు.

# ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలు నిషేధం

ఊరేగింపులో డీజే సౌండ్ సిస్టం వినియోగించరాదు.
వినాయక చవితి పందిళ్లలో సాంప్రదాయ భక్తి పాటలను మాత్రమే వినిపించాలి
వినాయక చవితి నిమజ్జనంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలి
వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా పకడ్బందీగా అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో సమన్వయంతో జిల్లాలో సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలి . జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి .. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

భీమవరం: ఆగస్ట్ 20, శ్రీ చక్రవినాయక చవితిలో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలను నిషేదించాలని, ఉత్సవాలను ఘనంగా పకడ్బందీగా అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో సమన్వయంతో ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు రానున్న వరసిద్ధి వినాయక ఉత్సావాలు, నిమజ్జనం కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వినాయక ఉత్సవాలలో మనమందరం బాధ్యతగా మట్టి వినాయకులను భక్తిశ్రద్ధలతో పూజించి పర్యావరణానికి మేలు కలిగేలా చూడాల్సి ఉందన్నారు. వేలల్లో విగ్రహాలు పూజింపబడతాయని, మట్టి వినాయకుల నిమజ్జనం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని వుండదని తెలిపారు. నిమజ్జన సమయంలో గజ ఈతగాళ్ళు తగినంతమంది ఉండేలా చర్యలు తీసుకోవాలని మత్స్య శాఖ అధికారికి సూచించారు. కోలాటం, భజన వంటి సాంప్రదాయ కార్యక్రమాలను మాత్రమే పందిళ్ల వద్ద ఏర్పాటు చేయాలని, రికార్డింగ్ డాన్స్ లు, డీజేలు ఏర్పాటు చేయరాదన్నారు. ఆర్చిలు, పట్టణంలో పలు ప్రాంతాల్లో డెకరేషన్ లైటింగ్, అరటి తోరణాలు ఏర్పాటు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లీచింగ్, శానిటేషన్, త్రాగు నీరు, స్టేజి, లైటింగ్ ఏర్పాట్లు,





బ్యారికేడింగ్ పోలీస్ వారితో సమన్వయము చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. నిమజ్జన కార్యక్రమం కొరకు నీటి నిల్వ తగినంత ఉండేలా చూడాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. నిమజ్జనంలో ఎలాంటి అపశృతులు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. వినాయక చవితి సందర్భంగా ఎటువంటి బాణాసంచ పెల్చరాదని ఆదేశించారు. ఆర్టీసీ వారు బస్ ట్రాఫిక్ రూట్ సమన్వయం పోలీస్ వారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అంబులెన్స్ ల ఏర్పాటు, ప్రథమ చికిత్స ఏర్పాటు ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. ఏపీఎస్పీడిసిఎల్ వారు పవర్ కట్ లేకుండా చూడాలని, కరెంట్ తీగలు వేలాడుతుంటే వాటిని సరిచేయాలని, నిమజ్జన ప్రాంతంలో జనరేటర్ తదితర ఏర్పాట్లు ఉండాలని సూచించారు. అన్ని పట్టణాల్లో, మండలాల్లో కూడా పోలీస్, రెవెన్యూ, మండల అధికారులు, పంచాయితీ రాజ్, మునిసిపల్ అధికారులు సమన్వయంతో వినాయక విగ్రహ ఏర్పాట్లు, నిమజ్జన ఏర్పాట్లు సామరస్యంగా ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వినాయక చవితి పండుగ వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, అధికారులు అప్రమత్తంగా బాధ్యతగా వ్యవహరించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. విగ్రహాల నిమర్జన ఎట్టి పరిస్థితుల్లో సాగునీటి కాలువలు, త్రాగునీటి చెరువులలో చేయరాదన్నారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా వినాయక చవితి మహోత్సవం ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సంవత్సరం కూడా గతం కన్నా మెరుగ్గా వినాయక చవితి ఉత్సవాలు జరిగేల చూడాలని కోరారు. సింగిల్ విండో విధానంలో ఫైర్, విద్యుత్, పోలీస్, మునిసిపల్ తదితర అధికారులు ఒకే వేదికలో కూర్చునెలా ఏర్పాటుకు పర్మిషన్లు త్వరితగతిన ఇచ్చేలా చూడాలన్నారు. విగ్రహాల ఏర్పాటుకు రెండు మూడు రోజులు ముందే అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండపాలలో భక్తి పాటలు మాత్రమే ప్లే చేయాల్సి ఉ ంటుందని, ఇతర పాటలు ఉండరాదని కోరారు. ఎలాంటి గొడవలు పడకుండా అందరూ ప్రశాంతంగా వినాయక మహోత్సవాలు జరిగేలా అందరూ సహకరించాలని, త్రాగి గొడవలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జనానికి నిర్దేశించిన ప్రదేశాలను మాత్రమే వినియోగించాలని, అక్కడ మాత్రమే పోలీస్ బందోబస్తు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం ఆర్డీవోలు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, ఖతీబ్ కౌసర్ భానో, డీఎస్పీలు ఆర్.జయసూర్య, డా.శ్రీ వేద, డి.విశ్వనాథ్, డిపిఓ ఎన్.రామ్ నాథ్ రెడ్డి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ, డి ఎం అండ్ హెచ్ ఓ జి.గీతా బాయి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఎ.రాంబాబు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇ.ఇ వెంకటేశ్వరరావు, దేవాదాయ, ఎక్సైజ్ శాఖల అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లులో ఉద్యానవన సహాయకుల కోసం రెండో రోజు శిక్షణా శిబిరం.






పాలకొల్లు/ భీమవరం ఆగస్టు 20 (శ్రీ చక్ర )పాలకొల్లు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పోడూరు, ఆచంట మండలాల గ్రామ స్థాయి ఉద్యానవన సహాయకుల కోసం నిర్వహిస్తున్న శిక్షణా శిబిరం రెండవ రోజు బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమంలో వ్యవసాయ శాఖ పాలకొల్లు సహాయ సంచాలకులు మురళీ కృష్ణ, పాలకొల్లు ఏవో ×రాజశేఖర్, పోడూరు ఏవో ××విశ్వేశ్వరరావు, ఆచంట ఏవో ××నాగరాజు× పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ప్రకృతి వ్యవసాయ ప్రార్థన ప్రతిజ్ఞ పరిచయాలతో× ప్రారంభమైంది. అనంతరం సహాయ సంచాలకులు ×మురళీ కృష్ణ× మాట్లాడుతూ, "ప్రకృతి వ్యవసాయం లో ఉపయోగించే వివిధ ఇన్పుట్స్ యొక్క ప్రాముఖ్యత, వాటి పనితీరు, రైతులకు కలిగే లాభాలపై ప్రతి సహాయకుడు లోతుగా అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు.రెండవ రోజు క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా, మండలంలోని కమ్ము గ్రామంలో×× గోనిపాటి సునీల్ ఏ గ్రేడ్ మోడల్ ను పరిశీలించడం జరిగింది. ఆ మోడల్ యొక్క ప్రాముఖ్యత గురించి డివిజన్ ఇంచార్జ్ అప్పారావు వివరించారు.ఈ సందర్శనలో బృందానికి బీజామృతం, ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, అగ్నాస్త్రం, కోడిగుడ్డు-నిమ్మరసం ద్రావణం, బయో కల్చర్స్ వంటి ప్రకృతి వ్యవసాయ ఇన్పుట్స్ తయారీ, వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు.వ్యవసాయ సిబ్బంది ఈ ఇన్పుట్స్ తయారీ విధానాలను చూపిస్తూ, వాటి వినియోగం రైతులకు ఎలా ప్రయోజనకరమో విశదీకరించారు. ఈ శిక్షణలో మూడు మండలాల గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యానవన సహాయకులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

# మద్యం షాపుల లైసెన్స్‌లపై ప్రభుత్వం కీలక నిర్ణయుం



హైదరాబాద్, ఆగస్ట 20: తెలంగాణలో మద్యం షాపుల లైసెన్స్ గడువు మరి కొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ రేవంత్ సర్కార్ బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ క్రమంలో జనాభా ప్రాతిపదికన లిక్కర్స్ షాప్స్‌కు లైసెన్స్ ఫీజును ప్రభుత్వం ఖరారు చేసింది. ఐదు వేల జనాభా ఉన్న ప్రాంతాల్లో వైన్స్ షాపు లైసెన్స్ ఫీజు రూ. 50 లక్షలుగా ఖరారు చేసింది. ఇక ఐదు వేల నుంచి 50 వేల వరకు జనాభా ఉంటే.. రూ. 55 లక్షలు, అలాగే 50 వేల నుంచి లక్ష వరకు జనాభా ఉంటే రూ. 60 లక్షలు, లక్ష జనాభా నుంచి ఐదు లక్షల జనాభా ఉంటే.. రూ. 65 లక్షలు, 5 లక్షల నుంచి 20 లక్షల జనాభా ఉన్న ప్రాంతాల్లో లైసెన్స్ ఫీజు రూ. 85 లక్షలు, 20 లక్షలకు పైగా ఉన్న ప్రాంతాల్లో రూ. కోటి పది లక్షల లైసెన్స్ ఫీజు కింద చెల్లించాలని అబ్కారీ శాఖ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 2620 మద్యం దుకాణాలు ఉన్నాయి. అయితే ఈ ఏడాది నవంబర్ 30వ తేదీతో మద్యం షాపుల లైసెన్సులు ముగియనున్నాయి. వచ్చే విడతకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను అబ్కారీ శాఖ ముందుగానే కసరత్తు చేపట్టింది. అందులోభాగంగానే ఈ లైసెన్స్ ఫీజును నిర్ణయించింది

## కాళీపట్నం గ్రామ కంఠం భూములు సర్వేపై సమీక్షించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.






మొగల్తూరు/ భీమవరం ఆగస్టు 20( శ్రీచక్ర. )మొగల్తూరు మండలం కాళీపట్నం గ్రామకంఠం భూములు సర్వేపై జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం నరసాపురం రెవిన్యూ డివిజనల్ అధికారి, మొగల్తూరు మండల తాహాసిల్దార్ తో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళీపట్నం గ్రామ ఎస్టేట్ భూములకు సంబంధించి గ్రామ కంఠం పరిధిలో పాత రికార్డు ప్రకారం ఏ విధంగా ఉన్నది, ప్రస్తుత భూ పరిస్థితి ఏ విధంగా ఉన్నది సర్వే చేసి ఒక నివేదికను అందజేయాలని ఆదేశించారు. గ్రామ కంఠం భూముల్లో ప్రభుత్వ ఆస్తులను గుర్తించి వాటికి ప్రత్యేక సర్వే నెంబర్లు కేటాయించాల న్నారు.ముందుగా రెవెన్యూ గ్రామమైన కాళీపట్నం పరిధిలో ఉన్న జగన్నాధ పురం, కోమటి తిప్ప, గ్రామాలలో సర్వే చేపట్టాలన్నారు. అవసరం మేరకు అదనంగా సర్వేయర్లను వినియోగించుకొని ఈ సర్వేను సత్వరమే పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లాజాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో, తహసిల్దార్ లను ఆదేశించారు.ఈ సమా వేశంలో ఆర్డీవో దాసి రాజు, తహసిల్దార్ రాజ్ కిషోర్, కలెక్టరేట్ ల్యాండ్ సూపరింటెండెంట్ రవికుమార్, మండల సర్వేయర్ పాల్గొన్నారు........

## శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నందు వైభవంగా ప్రదోష పూజలు

నాగలాపురం, ఆగస్టు 20(శ్రీచక్ర):శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రదోష పూజలు అత్యంత వైభవంగా జరిగాయి.ప్రదోషం సందర్భంగా శ్రీ నందీశ్వర స్వామి వారికి మరియు శ్రీ వాల్మీకేశ్వర స్వామి వారికి ఏకకాలంలో ప్రదోష పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు.అభిషేకం అనంతరం స్వామి అమ్మవార్లను మరియు ప్రదోష నందీశ్వర స్వామి వారిని వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి ధూప దీప నైవేద్యములు, మహాదీపారాధనలు నిర్వహించడం జరిగినది.ఈ ప్రదోష పూజలకు ప్రసాదం ఉభయదారులుగా నింద్రకు చెందిన శ్రీనివాస్ మిల్క్ ప్రయివేట్ లిమిటెడ్ వారు ఉభయ దారులుగా వ్యవహారించారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారిణి వి.లత ఆలయ మర్యాదలతో దర్శనం ఏర్పాట్లు చేసి స్వామి వారి ప్రసాదములు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ ం అర్చకులు,సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.






# గిల్ వచ్చేశాడు



ముంబై: ఏడాది తర్వాత శుభ్‌మన్ గిల్ భారత టీ20 జట్టులో చోటు దక్కించుకున్నాడు. వచ్చే నెల 9 నుంచి యూఏఈలో జరిగే ఆసియాకప్ టోర్నీ కోసం మంగళవారం సెలెక్టర్లు 15 మందితో కూడిన జట్టును ప్రకటించారు. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో భారత్ బరిలోకి దిగనుండగా.. అతడికి డిప్యూటీగానూ గిల్ వ్యవహరించనున్నాడు. గతంలో అక్షర్ ఈ బాధ్యతలు నిర్వర్తించాడు. స్టార్ పేసర్ బుమ్రా సైతం జట్టులోకి రావడంతో పేస్ బలం రెట్టింపు కానుంది. అయితే ఐపీఎల్‌తో పాటు ఏడాది కాలంగా ఈ ఫార్మాట్‌లో విశేషంగా రాణిస్తున్న శ్రేయాస్ అయ్యర్‌కు సెలెక్టర్లు మొండిచేయి చూపారు. ఇక 25 ఏళ్ల గిల్ చివరి టీ20 మ్యాచ్‌ను గతేడాది జులై 30న శ్రీలంకపై ఆడాడు. ఆ తర్వాత బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్‌లతో జరిగిన టీ20 సిరీస్‌లకు అతన్ని ఎంపిక చేయలేదు. ఇక ఇంగ్లండ్‌తో ఇటీవలి టెస్టు సిరీ?సలో గిల్ అంచనాలకు మించి రాణించడం చూశాం. జైస్వాల్ సైతం పోటీలో ఉన్నా గిల్ వైపే మొగ్గు చూపారు. అయితే గిల్ రాకతో జట్టు ఓపెనర్ల సంఖ్య అభిషేక్, శాంసన్‌లతో కలిపి మూడుకు చేరింది. దీంతో అభిషేక్‌కు జతగా గిల్‌ను ఆడించి శాంసన్‌ను మిడిలార్డర్‌కు మార్చే అవకాశం ఉంది. అటు జట్టు దుబాయ్ చేరాక ప్రత్యర్థి జట్టు బలాలు, పరిస్థితులను గమనించి గిల్‌ను ఎక్కడ ఆడించాలనేది నిర్ణయం తీసుకుంటారని అగార్కర్ తెలిపాడు. బ్యాటింగ్ విభాగంలో హార్దిక్, తిలక్ వర్మ, శివమ్ దూబేలతో పాటు ఐపీఎల్‌లో ఇబ్బందిపడిన హిట్టర్ రింకూ సింగ్ చోటు దక్కించుకున్నాడు. బ్యాకప్ కీపర్‌గా జితేశ్ శర్మపై సెలెక్టర్లు నమ్మకముంచారు. ధ్రువ్ జురెల్ పేరును కూడా పరిగణనలోకి తీసుకున్నా అతడిని స్టాండ్‌బైగా ఎంపిక చేశారు. ఆర్‌సీబీ తరఫున జితేశ్ మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న విషయం తెలిసిందే.శ్రేయాస్ ఎదురుచూడాల్సిందే..ఐపీఎల్‌లో వరుసగా రెండుసార్లు సారథిగా తన జట్ల (కోల్‌కతా, పంజాబ్)ను ఫైనల్‌కు చేర్చడంతో పాటు బ్యాటింగ్‌లోనూ శ్రేయాస్ అయ్యర్ ఆకట్టుకున్నాడు. ఈ ఏడాది సీజన్‌లో 175 స్ట్రయిక్ రేట్‌తో 604 పరుగులు సాధించాడు. అటు చాంపియన్స్ ట్రోఫీలోనూ కీలక పాత్ర పోషించాడు. అలాగే ఫార్మాట్ ఏదైనా చెలరేగి గతేడాది సయ్యద్ ముస్తాక్ అలీ, రంజీ, ఇరానీ ట్రోఫీల్లోనూ ముంబై జట్టును విజేతగా నిలిపాడు. అయినా టీ20 జట్టులో శ్రేయా?సకు చోటు దక్కకపోవడంతో సెలెక్టర్లపై ఫ్యాన్స్ గుర్రుగా ఉన్నారు. కనీసం స్టాండ్‌బై ఆటగాడిగానూ పనికిరాడా? అని విమర్శిస్తున్నారు. అయితే వీటికి సమాధానంగా అన్నట్టు అజిత్ అగార్కర్ స్పందించాడు. 'ఆసియాక్‌పనకు శ్రేయాస్ ఎంపిక కాకపోవడం దురదృష్టకరం. ఇందులో అతడి తప్పు లేదు.. మా తప్పు లేదు. ఎందుకంటే శ్రేయాస్‌ను ఎవరి స్థానంలో తీసుకోవాలో చెప్పండి? జట్టులో అత్యంత పోటీ వాతావరణం ఉంది. అందుకే తను మరికొంత కాలం వేచిచూడాల్సిందే' అని అగార్కర్ తేల్చాడు.జట్టులోకి పేసర్ బుమ్రాబుమ్రా రాకతో..: ఆసియాకప్ తర్వాత విండీ?సతో టెస్టు సిరీస్ ఉండడంతో స్టార్ పేసర్ బుమ్రా ప్రాతినిధ్యంపై సందేహాలు నెలకొన్నాయి. ఎందుకంటే సెప్టెంబరు 28న ఫైనల్ జరుగనుండగా.. అక్టోబరు 2 నుంచే టెస్టు ఆరంభమవుతుంది. అయితే పెద్ద టోర్నీల్లో బుమ్రా ఆడితేనే బావుంటుందనే ఆలోచనతో సెలెక్టర్లు అతడిని ఎంపిక చేశారు. దీంతో టీ20 ప్రపంచకప్ తర్వాత బుమ్రా ఈ ఫార్మాట్‌లో ఆడబోతున్నాడు. ఏదిఏమైనా బుమ్రా రాకతో భారత బౌలింగ్ మరింత పటిష్టం కానుంది. అతడికి జతగా పేస్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగనున్నారు. హర్షిత్ రాణా రిజర్వ్ పేసర్‌గా ఉండనున్నాడు. అంచనా వేసినట్టుగానే స్పిన్ త్రయం కుల్దీప్, అక్షర్, వరుణ్ చక్రవర్తిలకు చోటు దక్కింది. కోచ్ గంభీర్ ఆల్‌రౌండర్లకు ప్రాముఖ్యం ఇస్తుండడంతో వాషింగ్టన్ సుందర్‌ను కూడా తీసుకుంటారనే కథనాలు వెలువడ్డాయి. కానీ అతడిని స్టాండ్‌బైగానే పరిగణించారు.


# రోకో లేకుండానే భారత జట్టు.. 17 ఏళ్లలో ఇదే తొలిసారి..!





ఆసియా కప్ టోర్నీ వచ్చే నెలలో మొదలుకానున్నది. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు టీ20 ఫార్మాట్‌లో జరుగనుండగా.. అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా భారత్-పాకిస్తాన్ మధ్య జరిగే హైవోల్టేజ్ మ్యాచ్ కోసం నిరీక్షిస్తున్నారు. టోర్నమెంట్ షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్ సెప్టెంబర్ 14న దుబాయ్‌లో జరగనుంది. అయితే, భారత జట్టు ఈ మ్యాచ్ ఆడుతుందో.. లేదో ఇంకా స్పష్టత రాలేదు. అదే సమయంలో, సెప్టెంబర్ 10న యుఏఈతో భారత్ తన తొలి మ్యాచ్ ఆడనుంది. 2008 తర్వాత భారత జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పేరు లేకపోవడం ఇదే మొదటిసారి. 17 సంవత్సరాల తర్వాత వారిద్దరు లేకుండానే జట్టు ఈ టోర్నమెంట్ ఆడనుంది. 2008 నుంచి ఇప్పటి వరకు భారత జట్టు ఎంతగా మారిపోయిందో ఓ లుక్కేద్దాం రండి..!2008లో కెప్టెన్ ఎంఎస్ ధోనీ.. రోహిత్‌కు ఇదే తొలి ఆసియా కప్..2008లో ఆడిన ఆసియా కప్‌లో మహేంద్ర సింగ్ ధోని కెప్టెన్‌గా ఉన్నాడు. ఇది రోహిత్ శర్మకు తొలి ఆసియా కప్. ఆ ఎడిషన్‌లో విరాట్ జట్టులో లేడు. యువరాజ్ సింగ్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. వన్డే ఫార్మాట్‌లో ఆడిన ఆ ఎడిషన్‌లో, టీమ్ ఇండియా ఫైనల్‌కు చేరుకుంది. అయితే, శ్రీలంక చేతిలో 100 పరుగుల తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. 2010లో వన్డే ఫార్మాట్‌లో ఆడిన ఆసియా కప్‌కు కూడా ధోనీ కెప్టెన్‌గా వ్యవహరించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ ఆ ఎడిషన్‌లో జట్టులో ఉన్నారు. అయితే, జట్టుకు ఎవరినీ వైస్ కెప్టెన్‌గా నియమించలేదు. 2010లో ఫైనల్‌లో శ్రీలంకను 81 పరుగుల తేడాతో ఓడించి భారత జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. 2012లో వన్డే ఫార్మాట్‌లో ఆడిన ఆసియా కప్‌లో ధోనీ కెప్టెన్‌గా ఉన్నాడు. విరాట్ కోహ్లీకి వైస్ కెప్టెన్సీ బాధ్యత అప్పగించారు. రోహిత్ శర్మ కూడా జట్టులో ఉన్నాడు. 2012లో సెమీ-ఫైనల్స్‌లో ఓడిపోవడంతో భారత జట్టు ఎలిమినేట్ అయ్యింది. ఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను రెండు పరుగుల తేడాతో ఓడించి పాక్ టైటిల్ గెలిచింది.

# ఆసియా కప్‌కు జైస్వాల్‌ను ఎంపిక చేయకపోవడం అన్యాయం : మాజీ స్పిన్నర్ ఆర్ అశ్విన్

ఆసియా కప్ 2025 కోసం భారత టీ20 జట్టును ప్రకటించిన తర్వాత, సెలక్షన్ కమిటీ నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను జట్టులోకి ఎంపిక చేయకపోవడం టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఆశ్చర్యకరంగా ఉందని.. నిరాశ కలిగించిందని పేర్కొన్నాడు. జైస్వాల్‌ను ఇలా పక్కన పెట్టడం అన్యాయంగా అభిప్రాయపడ్డాడు. అద్భుతంగా ప్రదర్శిస్తున్న ఆటగాడికి ఇలాంటి అన్యాయం జరిగితే ఆటతీరును దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆయన తెలిపాడు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా తీసుకుని జట్టులోకి తీసుకోగా.. జైస్వాల్‌ను జట్టు నుంచి తప్పించింది. ఈ నిర్ణయం పై అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించారు. 'జట్టు కోసం నిస్వార్థంగా ఆడే యువ ఆటగాడు జైస్వాల్. ఇలా తప్పించబడడం చాలా బాధాకరం.



# చిక్కుల్లో పాకిస్తాన్ మాజీ కెప్టెన్.. వసిం అక్రమ్‌పై సైబర్ క్రైమ్ ఏజెన్సీకి ఫిర్యాదు..



। పాకిస్తాన్ మాజీ కెప్టెన్ వసిం అక్రమ్ చిక్కుల్లో పడ్డాడు. గ్యాంబ్లింగ్, బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌కు ప్రచారం చేస్తున్న మాజీ బౌలర్‌పై సైబర్ క్రైమ్ ఏజెన్సీకి ఫిర్యాదు చేశారు. జూదం, బెట్టింగ్ యాప్స్‌ను ప్రోత్సహిస్తున్న అక్రమ్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ముహమ్మద్ ఫైజ్ లాహోర్‌లోని నేషన్ సైబర్ క్రైమ్ ఏజెన్సీ(ఔఅఅఎం)కి ఫిర్యాదు చేశాడు. విదేశీ బెట్టింగ్ యాప్ 'బాజీ'తో అక్రమ్‌కు సంబంధం ఉందని ఫైజ్ ఆరోపించారు. పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ ఈ బెట్టింగ్ యాప్ బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తున్నాడన్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ అయిన పోస్టర్, వీడియో క్లిప్‌లో వసీం అక్రమ్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌కు మద్దతు తెలుస్తోందని.. ఇది యాప్‌పై సాధారణ ప్రజల్లో ఆసక్తిని పెంచిందని పేర్కొన్నారు.


# ప్రపంచకప్ జట్టులో శ్రీచరణి

## రేణుక రీఎంట్రీ ఫ షఫాలీకి మొండిచేయి ఫ టీమిండియా ఎంపిక



ముంబై: ఇంగ్లండ్ టూర్‌లో ఆకట్టుకొన్న తెలుగమ్మాయి శ్రీచరణికి జాక్‌పాట్ తగిలింది. మంగళవారం ప్రకటించిన మహిళల వన్డే వరల్డ్ కప్ జట్టులో ఆమెకు చోటుదక్కింది. ఫిట్‌నెస్ సాధించిన పేసర్ రేణుక సింగ్ జట్టులోకి పునరాగమనం చేసింది. టాపార్డర్‌లో ప్రతికా రావల్‌కు చాన్స్ దక్కగా.. షషాలీకి సెలెక్టర్లు మొండిచేయి చూపారు. కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్‌గా స్మృతి మంధాన వ్యవహరించనున్నారు. భారత్, శ్రీలంకల్లో వచ్చే నెల 30 నుంచి వరల్డ్‌కప్ జరగనుంది. కాగా ఇటీవలే ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీ?సలో 10 వికెట్లు పడగొట్టిన కడప జిల్లాకు చెందిన శ్రీచరణి ప్లేయర్ ఆఫ్ ది సిరీ?సగానూ ఎంపికైంది. కాగా, మెగా టోర్నీకి ముందు.. అంటే సెప్టెంబరు 14 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే మూడువన్డేల సిరీస్ కోసం కూడా భారత జట్టును సెలెక్టర్లు ప్రకటించారు. ఇంగ్లండ్ పర్యటనలో ఆడిన జట్టును దాదాపుగా ప్రపంచక్‌పనకు ఎంపిక చేశారు. ఒక్క మార్పు మినహా విశ్వకప్ జట్టునే ఈ సిరీ?సకూ ఖరారు చేశారు. ఆల్‌రౌండర్ అమన్‌జోత్ కౌర్ స్థానంలో ఆసీస్‌తో వన్డేలకు సయాలీ సత్‌ఘరేను తీసుకొన్నారు. గాయంతో బాధపడుతున్న అమన్‌జోత్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌లో పునరావాసంలో ఉంది. ప్రపంచకప్ సమయానికి ఆమె కోలుకొనే అవకాశం ఉంది. యువ సీమర్ క్రాంతి గౌడ్, అరుంధతిలకు కూడా టీమ్‌లో చోటు లభించింది. శ్రీచరణితోపాటు దీప్తి శర్మ, రాధా యాదవ్, స్నేహ్ రాణాలతో స్పిన్ విభాగం బలంగా కనిపిస్తోంది.భారత మహిళల వరల్డ్‌కప్ జట్టు హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతికా రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రేణుక సింగ్ ఠాకూర్, అరుంధతి, రిచా ఘోష్ (వికెట్ కీపర్), క్రాంతి గౌడ్, అమన్‌జోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీచరణి, యాస్తిక భాటియా (వికెట్ కీపర్), స్నేహ్ రాణా.

# రష్మికకు స్వర్ణం మనుకు కాంస్యం



షిమ్‌కెంట్ (కజకిస్థాన్): భారత స్టార్ షూటర్ మను భాకర్ ఆసియా చాంపియన్‌షి?పలో పతకం సాధించింది. సీనియర్ విభాగం మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత ఈవెంట్ ఫైనల్స్‌లో 219.7 పాయింట్లు స్కోరు చేసిన మను.. మూడోస్థానంలో నిలిచి కాంస్యం అందుకుంది. ఇక, ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో పాలక్, సురుచి సింగ్‌లతో కలిసి మను భాకర్ కాంస్యం నెగ్గి రెండో పతకం ఖాతాలో వేసుకుంది. అలాగే జూనియర్ బాలికల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత ఈవెంట్‌లో భారత అమ్మాయి రష్మి సాగల్ స్వర్ణం కొల్లగొట్టింది. ఇదే విభాగం టీమ్ ఈవెంట్‌లోనూ రష్మిక.. వంశిక, మోహినిలతో కలిసి పసిడి నెగ్గి గోల్డెన్ డబుల్ సాధించింది. కాగా, యూత్ మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో కనక్ స్వర్ణం, ఆగమ్ గ్రేవాల్ రజతం నెగ్గారు. ఇక, టీమ్ ఈవెంట్‌లో భారత జట్టు పసిడి సాధించింది. జూనియర్ బాలుర ఎయిర్ పిస్టల్‌లో గవిన్ కాంస్యం అందుకోగా.. యూత్ పురుషుల ఎయిర్ పిస్టల్‌లో గిరీష్ స్వర్ణం, దేవ్ ప్రతాప్ కాంస్యం గెలిచారు.

# సెమీస్‌లో స్వియటెక్ జోడీ



న్యూయార్క్: యూఎస్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ చాంపియన్‌షి?పలో స్వియటెక్, డిఫెండింగ్ చాంప్ సారా ఎరాని జంటలు సెమీస్ చేరుకొన్నాయి. క్వార్టర్స్‌లో స్వియటెక్ -కాస్పర్ రూడ్ ద్వయం 4-1, 4-2తో కేటీ మెక్‌నెల్లీ-ముసెట్టి జంటపై గెలిచింది. తొలిరౌండ్‌లో కీన్-టియాఫోపై స్వియటెక్ జోడీ గెలిచింది. క్వార్టర్స్‌లో ఎరాని-వవస్సోరి జంట 4-1, 5-4(4)తో ముచోవా-రుబ్లేవ్‌పై నెగ్గింది. మొదటి రౌండ్‌లో రిబకినా-ఫ్రిట్జ్‌పై 4-2, 4-2తో ఎరాని జంట నెగ్గింది. కాగా, వీనస్ విలియమ్స్-రిల్లీ ఒపెల్కా 2-4, 4-5(2)తో ముచోవా-రుబ్లేవ్ ద్వయం చేతిలో, ఒసాక-మోన్‌ఫిల్స్ జోడీ 3-5, 2-4తో కేటీ-ముసెట్టి జంట చేతిలో తొలి రౌండ్‌లోనే ఓడారు.

# మందు తలకెక్కిందా.. హ్యాంగోవర్ తగ్గాలంటే ఇలా ట్రై చేయండి




హ్యాంగోవర్ అనేది అతిగా మద్యం సేవించడం వల్ల వచ్చే ఒక అసౌకర్యమైన పరిస్థితి. తలనొప్పి, వికారం, అలసట, డీహైడ్రేషన్ వంటి లక్షణాలు హ్యాంగోవర్‌లో సాధారణం. హ్యాంగోవర్‌ను పూర్తిగా నివారించడానికి మద్యం సేవించకపోవడమే ఉత్తమ మార్గం అయినప్పటికీ, కొన్ని చిట్కాలు దాని తీవ్రతను తగ్గించడానికి సహాయపడతాయి. హ్యాంగోవర్ అంటే ఏమిటి? మద్యం (ఎథనోల్) ఒక డైయూరెటిక్, అంటే ఇది మూత్రవిసర్జనను పెంచుతుంది, దీనివల్ల డీహైడ్రేషన్ వస్తుంది. మద్యం జీర్ణమైనప్పుడు, అసిటాల్డిహైడ్ అనే విషపూరిత రసాయనం ఉత్పత్తి అవుతుంది, ఇది హ్యాంగోవర్ లక్షణాలకు ప్రధాన కారణం. "పడకగదిలో సుఖం కావాలంటే .. వేడి పాలల్లో ఇది కలిపి తాగండి.. మీకు తిరుగుండదు." హ్యాంగోవర్ లక్షణాలు: మద్యం ఎక్కువగా తాగడం వల్ల తలనొప్పి, వికారం , వాంతులు , అలసట , బలహీనత, డీహైడ్రేషన్ (దాహం, నోరు పొడిబారడం), కండరాల నొప్పులు, తల తిరగడం, కాంతి , శబ్దానికి సున్నితత్వం, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం వంటి లక్షణాలు కన్పిస్తాయి. హ్యాంగోవర్ తగ్గించడానికి మార్గాలు: " ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?" హ్యాంగోవర్‌ను పూర్తిగా నివారించడానికి మద్యం సేవించకపోవడమే ఉత్తమ మార్గం. మద్యం ఎక్కువగా సేవించినట్లయితే కొన్ని చిట్కాలతో హ్యాంగోవర్ లక్షణాలను తగ్గించుకోవచ్చు. మద్యం సేవించేటప్పుడు , తరువాత పుష్కలంగా నీరు త్రాగాలి. ఆల్కహాల్ డైయూరెటిక్ కాబట్టి, ఇది శరీరం నుండి ద్రవాలను కోల్పోయేలా చేస్తుంది. నీరు, కొబ్బరి నీరు, జ్యూస్‌లు వంటి ద్రవాలను తాగడం వల్ల డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. ఎలక్ట్రోలైట్స్ రీప్లేస్ చేయండి: మద్యం సేవించడం వల్ల శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ (సోడియం, పొటాషియం, మెగ్నీషియం) స్థాయిలు తగ్గుతాయి. స్పోర్ట్స్ డ్రింక్స్ లేదా ఎలక్ట్రోలైట్ పౌడర్ కలిపిన నీటిని తాగడం వల్ల కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందవచ్చు. తగినంత విశ్రాంతి తీసుకోండి: మద్యం సేవించిన తరువాత శరీరం కోలుకోవడానికి సమయం పడుతుంది. తగినంత నిద్ర పోవడం చాలా ముఖ్యం. ఒతినెవ "బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!" తేలికపాటి ఆహారం తీసుకోండి: మద్యం సేవించిన తరువాత జీర్ణక్రియ మందగిస్తుంది. తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవడం మంచిది. పండ్లు, కూరగాయలు, సూప్‌లు, టోస్ట్ వంటి ఆహారాలు తీసుకోవచ్చు. తలనొప్పికి మందులు: తలనొప్పి తీవ్రంగా ఉంటే ఐబుప్రోఫెన్ లేదా నాప్రోక్సెన్ వంటి ఓవర్-ది-కౌంటర్ నొప్పి నివారణ మందులు తీసుకోవచ్చు. ఆస్పిరిన్ మరియు పారాసెటమాల్ వంటి మందులను ఖాళీ కడుపుతో తీసుకోకూడదు. విటమిన్ సి: విటమిన్ సి యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది మరియు మద్యం వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం: అల్లం వికారం మరియు వాంతులను తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం టీ తాగవచ్చు లేదా అల్లం ముక్కను నమలవచ్చు. తేనె: తేనెలో ఫ్రక్టోజ్ ఉంటుంది, ఇది శరీరం ఆల్కహాల్‌ను వేగంగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. వ్యాయామానికి దూరంగా ఉండండి: హ్యాంగోవర్‌తో ఉన్నప్పుడు వ్యాయామం చేయడం వల్ల డీహైడ్రేషన్ మరియు లక్షణాలు మరింత తీవ్రమవుతాయి. మళ్ళీ మద్యం సేవించవద్దు: "హెయిర్ ఆఫ్ ది డాగ్" అనే పద్ధతిలో హ్యాంగోవర్‌ను తగ్గించడానికి మళ్ళీ మద్యం సేవించడం తాత్కాలిక ఉపశమనాన్ని ఇస్తుంది, కానీ ఇది సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. నివారణ మార్గం: హ్యాంగోవర్‌ను నివారించడానికి ఉత్తమ మార్గం మద్యం సేవించక పోవడం లేదా మితంగా సేవించడం మంచిది. ఖాళీ కడుపుతో మద్యం సేవించవద్దు. తక్కువ ఆల్కహాల్ శాతం ఉన్న పానీయాలను ఎంచుకోండి. నెవ న్మదిగా త్రాగండి మరియు మద్యపానాల మీరు తాగే పరిమి తులను తెలుసుకోండి. హ్యాంగోవర్ చాలా అసౌకర్యంగా ఉంటుంది, కానీ సాధారణంగా ఇది ప్రమాదకరం కాదు. అయితే ఈ అనుస రించడం ద్వారా, మీరు హ్యాంగోవర్ లక్షణాలను తగ్గించ వచ్చు . త్వరగా కోలుకో వచ్చు. లక్షణాలు తీవ్రంగా ఉంటే లేదా ఎక్కువ కాలం కొనసాగితే, వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# చికెన్ బోన్స్ తినొచ్చా? తింటే ఏమవుతుంది!



చికెన్ అంటే చాలా మంది ఇష్టంగా తింటారు. కానీ చికెన్ తినేవాళ్ళు చాలా మంది చికెన్ బోన్స్ కూడా తింటూ ఉంటారు. చికెన్ బోన్స్ లో ఉన్న మూలగను బాగా ఇష్టంగా తినే వాళ్ళు ఉంటారు. అయితే చికెన్ బోన్స్ తినొచ్చా .. చికెన్ బోన్స్ తింటే ఏం జరుగుతుంది వంటి అనేక విషయాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చికెన్ బోన్స్ తినటం మంచిదేనా? చాలామంది చికెన్ బోన్స్ తినడం మంచిది కాదు అని చెబుతారు కానీ చికెన్ బోన్స్ తినడం మంచిది. అయితే బ్రాయిలర్ చికెన్ బోన్స్ మాత్రం తినొద్దు. నాటు కోడి బోన్స్ తినొచ్చు. చికెన్ బోన్ మజ్జలో కొల్లాజన్, కంజుగేటెడ్ లినోలెయిక్ యాసిడ్, గ్లైసిన్, గ్లూకోసమైన్ తో సహా అనేక ప్రోత్సాహకసమ్మేళనాలు ఉంటాయి.ఇవి మనలో వాపులు, నొప్పులు తగ్గిస్తాయి. మన చర్మ ఆరోగ్యానికి, కీళ్ల పనితీరుకు ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి. "వైద్యులు సర్జరీ ఎలా చేస్తారో తెలుసా?" చికెన్ బోన్స్ లో ఫుల్ పోషకాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉండే గ్లైసిన్ మరియు కంజుగేటెడ్ లినోలెయిక్ యాసిడ్ మన శరీర ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. అంతేకాదు చికెన్ బోన్స్ లో విటమిన్లు ం మరియు ః, విటమిన్లు ః1, ః5 మరియు ః7 కూడా ఉన్నాయి, ఇవి జీవక్రియ మరియు శక్తి మార్పిడికి సహాయపడతాయి. చికెన్ బోన్స్ మూలుగ లో ఖనిజాలు జింక్, ఐరన్, కాల్షియం మరియు సెలీనియం ఉంటాయి. ఇవి మన శరీరానికి కావలసిన పోషకాలు ఇస్తాయి. బ్రాయిలర్ కోడి బోన్స్ తినటం మంచిది కాదు అయితే బ్రాయిలర్ చికెన్ కు ఇచ్చే ఇంజక్షన్ల కారణంగా వాటి బోన్స్ తినడం మంచిది కాదని చెబుతారు. బ్రాయిలర్ కోళ్లు త్వరగా పెరగడం కోసం వాటికి ఇంజక్షన్లు ఇస్తారు. ఆ ఇంజక్షన్ల ప్రభావం కోళ్ల బోన్స్ పైన ఎక్కువగా ఉంటుంది. ఇవి కోళ్ల ఎముకతో పాటు అందులో ఉండే మూలగ పైన కూడా ప్రభావాన్ని చూపిస్తాయి. అందుకే బ్రాయిలర్ కోళ్లకు చెందిన ఎముకలను తింటే అనారోగ్యమని చెబుతున్నారు. 5 5 00:00 / 01:59 నాటు కోడి బోన్స్ తింటే బోలెడు లాభాలు ఇది వివిధ వ్యాధులకు కారణమవుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా ఇలా ఇంజక్షన్లతో పెరిగిన కోళ్ళ ఎముకలు తింటే క్యాన్సర్ మాత్రమే కాదు ఏడు రకాల వ్యాధులు వస్తాయని హెచ్చరిస్తున్నారు. అయితే నాటుకోడికి చెందిన బోన్, బోన్ మారో తినడం మంచిదేనని ఇందులో మంచి పోషకాలు మన శరీరానికి ఎంతగానో దోహదం చేస్తాయని చెబుతున్నారు. కనుక కోడి బోన్స్ తినే విషయంలో ప్రధానంగా ఈ విషయాలను ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలి.

# ఉదయాన్నే అంజీర వాటర్ తాగండి.. అంతులేని ఆరోగ్యం పొందండి.




అంజీర్ పండు, దీనిని అత్తి పండు అని కూడా అంటారు. ఇది ఒక తియ్యటి, రుచికరమైన పండు. ఇది మధ్యధరా ప్రాంతానికి చెందినది, కానీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సాగు చేస్తున్నారు. అంజీర్ పండులో అనేక పోషకాలు ఉన్నాయి మరియు ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాకుండా ప్రతిరోజూ ఉదయం అంజీర్ నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది పోషకాలతో నిండిన ఒక అద్భుతమైన పండు. దీనిని నీటిలో నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగడం వల్ల శరీరం అనేక విధాలుగా లాభపడుతుంది. అంజీర్ పోషక విలువలు: అంజీర్‌లో విటమిన్లు (విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ కె), ఖనిజాలు (కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్), ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. "మద్యం బాబులు జర జాగ్రత్త.. ఇవి తింటే ఇంక అంతే..!" అంజీర్ నీటి ప్రయోజనాలు: జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: అంజీర్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది . జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల ప్రేగు కదలికలు సులభమవుతాయి . కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి. " ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?" బరువు తగ్గడానికి సహాయపడుతుంది: అంజీర్‌లో కేలరీలు తక్కువగా ఉంటాయి . ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీనివల్ల అతిగా తినడం తగ్గుతుంది . బరువు నియంత్రణలో ఉంటుంది. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల జీవక్రియ కూడా మెరుగుపడుతుంది, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: అంజీర్‌లో పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంజీర్‌లో ఒమేగా 3 , ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: అంజీర్‌లో ఉండే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అయితే, డయాబెటిస్ ఉన్నవారు అంజీర్ తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది."బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!" రోగనిరోధక శక్తిని పెంచుతుంది: అంజీర్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తాయి మరియు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల శరీరం రోగాలతో పోరాడటానికి సిద్ధంగా ఉంటుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: అంజీర్‌లో ఉండే విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది చర్మాన్ని తేమగా ఉంచుతుంది . వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. అంజీర్ నీరు తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ఎముకలను బలపరుస్తుంది: అంజీర్‌లో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ ఉంటాయి, ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల ఎముకలు బలపడతాయి. ఆస్టియోపోరోసిస్ ప్రమాదం తగ్గుతుంది. శక్తిని అందిస్తుంది: అంజీర్ సహజ చక్కెరలకు మంచి మూలం. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది . రోజంతా ఉత్సాహంగా ఉంటారు. ంటలవతీబితిబవఎవనిబి అంజీర్ నీటిని ఎలా తయారు చేయాలి: 2-3 అంజీర్ పండ్లను రాత్రంతా ఒక గ్లాసు నీటిలో నానబెట్టండి. ఉదయాన్నే ఆ నీటిని వడగట్టి తాగండి. నానబెట్టిన అంజీర్ పండ్లను కూడా తినవచ్చు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో అంజీర్ నీరు తాగడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. జాగ్రత్తలు: అంజీర్ నీరు ఒక ఆరోగ్యకరమైన పానీయం. దీనిని ప్రతిరోజూ ఉదయం తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. కొంతమందికి అంజీర్ వల్ల అలర్జీలు వచ్చే అవకాశం ఉంది. అలాంటివారు అంజీర్ తీసుకోకపోవడం మంచిది. డయాబెటిస్ ఉన్నవారు అంజీర్ తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. అధిక మోతాదులో అంజీర్ తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం.

# పోషకాల గని : ఉదయాన్నే ఈ పొడిని ఒక చెంచా తింటే చాలు.. మీలో సగం రోగాలు మాయం

మునగాకుఅనేది "సూపర్ ఫుడ్"గా గుర్తింపు పొందింది.మునగాకు పొడి ప్రాచీన ఆయుర్వేద వైద్య విధానంలో ప్రాధాన్యాన్ని పొందినది. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వలన ఇది రోజువారీ జీవనశైలిలో కీలకమైన భాగంగా మారింది. ప్రతిరోజూ ఒక చెంచా మునగాకు పొడిని ఆహారంలో చేర్చడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. 1. పుష్కల పోషకాలు మునగాకు పొడిలో ప్రోటీన్లు, విటమిన్ ం, అ, ఇ, కె, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ వంటి అనేక పోషకాలు అధికంగా ఉంటాయి. విటమిన్ అ శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. క్యాల్షియం ఎముకల బలానికి అవసరం. ఐరన్ రక్తహీనతను తగ్గించి, శరీరానికి శక్తినిస్తుంది. " ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?" 2. యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మునగాకు పొడిలో యాంటీ ఆక్సిడెంట్లు విరివిగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించి, కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు అడ్డుకట్ట వేస్తాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా చేస్తుంది. జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. 3. రోగనిరోధక శక్తి పెంపు మునగాకు పొడిలో ఉన్న విటమిన్ అ , ఇతర జీవక్రియ పదార్థాలు రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. ఇది నిత్యజీవితంలో వస్తువుల కష్మలాలకు మరియు వైరస్‌లకు వ్యతిరేకంగా శరీరాన్ని రక్షిస్తుంది. వైరల్ జ్వరం, తక్కువ రక్తపోటు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడుతుంది. 4. రక్తపుటల నియంత్రణ మునగాకు పొడిని రోజూ తీసుకోవడం ద్వారా రక్తపోటు సరిగా ఉండేలా చేయవచ్చు. ఇందులో పొటాషియం , మ్యాగ్నీషియం అధికంగా ఉండటం వల్ల రక్తనాళాల మరింత ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. ఇది హృదయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!" ఖనీలివతీవట ఃఎ 5. జీర్ణక్రియకు సహాయం మునగాకు పొడిలో ఉన్న ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. గ్యాస్, అపచయం, మరియు జీర్ణక్రియ సమస్యలు ఉండే వారికి ఇది ఎంతో ఉపశమనం ఇస్తుంది. పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. 6. రక్తంలో చక్కెర నియంత్రణ మధుమేహం ఉన్నవారికి మునగాకు పొడి ఒక అద్భుతమైన సహాయకారి. ఇందులో ఇసోథియోసైనేట్లు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. ఇది రక్తంలో ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. 7. చర్మం, జుట్టు ఆరోగ్యం మునగాకు పొడిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ మరియు సప్లిమెంట్లు చర్మం మరియు జుట్టుకు తేజస్సును అందిస్తాయి. చర్మం మీద గుల్లలు, మచ్చలు తగ్గుతాయి. జుట్టు ఒత్తుగా, బలంగా పెరుగుతుంది. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ "నారింజ విత్తనాలను పడేస్తున్నారా? వీటితో ఏం చేయొచ్చో తెలుసా?" 8. కీళ్ల నొప్పుల నివారణ మునగాకు పొడి శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గించడంలో గొప్ప పాత్ర పోషిస్తుంది. ఆర్థరైటిస్, కీళ్ల నొప్పుల వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉపశమనం ఇస్తుంది. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉండటం వల్ల శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గిస్తుంది. 9. దెబ్బతిన్న కణజాలాల పునరుద్ధరణ మునగాకు పొడిలో ఉన్న ప్రోటీన్లు మరియు ఖనిజాలు కణజాలాల పునరుద్ధరణకు తోడ్పడతాయి. ఇది గాయాలు త్వరగా నయం కావడంలో సహాయపడుతుంది. 10. శరీర డిటాక్సిఫికేషన్ మునగాకు పొడి శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది. ఇది కాలేయం మరియు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగించి శరీరాన్ని శుభ్రపరుస్తుంది. ఎలా తీసుకోవాలి? ప్రతిరోజూ ఉదయాన్నే తేలికపాటి గోరు వెచ్చని నీటిలో ఒక చెంచా మునగాకు పొడిని కలిపి తాగడం మంచిది. దీనిని ద్రాక్షరసం, పాలు, లేదా స్మూతీల్లో కలుపుకోవచ్చు. ంటలవతీబితిబవఎవనిబి జాగ్రత్తలు మునగాకు పొడిని రోజువారీ జీవితంలో చేర్చడం ద్వారా మీ ఆరోగ్యం బలంగా, సమతౌల్యంగా ఉంటుంది. ఇది ప్రకృతి నిపుణుల ఆహారంగా మారిన ఒక అద్భుతమైన నాచురల్ టానిక్. అయితే ఎక్కువగా తీసుకోవడం శరీరానికి ప్రతికూల ప్రభావాలు చూపవచ్చు. గర్భిణీ స్త్రీలు, వైద్యుల సూచనతో మాత్రమే తీసుకోవాలి.









# థగ్ లైఫ్ ఫలితం..నాన్నను దెబ్బతీయదు

## నటి శృతి హాసన్ కామెంట్స్



అగ్ర హీరోల సినిమాల్లో నటిస్తూ శ్రుతిహాసన్ హిట్‌లను సొంతం చేసుకుంటున్నారు. తాజాగా 'కూలీ' సినిమాతో ప్రేక్షకులను పలకరించి ఆకట్టుకున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈసందర్భంగా హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రుతి తన తండ్రి కమల్‌హాసన్ గురించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రభావం తనపై ఎంతో ఉందన్నారు. నేను కమల్ హాసన్ కుమార్తెగా పరిచయమయ్యాను. కాబట్టి నాపై ఆయన ప్రభావం చాలా ఉంటుంది. నా నటనను ఆయన యాక్టింగ్‌తో పోలుస్తుంటారు. కానీ దానివల్ల నేనెప్పుడూ ఇబ్బంది పడలేదు. ఆయన ఎప్పుడూ నావెంట ఉండడం నా అదృష్టంగా భావిస్తాను. ఇండస్ట్రీలోని ఎంతోమందిలో ఆయన స్ఫూర్తి నింపారు. నాన్న నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చు. ఎంత ఎదిగినా ఒదిగిఉండాలని ఆయన దగ్గర నుంచే నేర్చుకున్నాను' అని తెలిపారు. ఇక కమల్ హాసన్ నటించిన 'థగ్‌లైఫ్' మిశ్రమ ఫలితాలను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. దీనిపై శ్రుతిహాసన్ మాట్లాడుతూ.. బాక్సాఫీస్ నంబర్లు కమల్‌హాసన్‌ను ప్రభావితం చేయలేవని తెలిపారు. 'పదేళ్ల క్రితం ఇండస్ట్రీలో ఈ నంబర్ల ప్రస్తావన ఉండేది కాదు. మా నాన్న తన సొంత డబ్బు పెట్టి సినిమా తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆయనది నంబర్ల గురించి ఆలోచించే మనస్తత్వం కాదు. వాటి గురించి పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటారు' అని శ్రుతి హాసన్ వివరించారు.

# కాంతారా నుంచి కులశేఖర పాత్ర పరిచయం




కన్నడ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజాచిత్రం 'కాంతార చాప్టర్ –1బ్లాక్ బస్టర్ మూవీ'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఇప్పటికే కథానాయిక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో కీలక పాత్రను పరిచయం చేసింది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కులశేఖర పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టర్ చూస్తుంటే గుల్షన్ ఇందులో విలన్‌గా కనిపించబోతున్నట్లు– తెలుస్తుంది. హొంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు–తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు.

# ఎఐ ఆధారిత హనుమాన్ మూవీ

## భారీ ఎత్తున నిర్మించేందుకు సన్నాహాలు

ఇప్పుడంతా పురాణాల కాలం నడుస్తోంది. పురాణాల ఆధారంగా చిత్రాలకు ఆదరణ పెరుగుతోంది. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం బాగా పెరుగుతోంది. –టెక్నాలజీ రంగం నుంచి హెల్త్, ఎడ్యుకేషన్, బిజినెస్, ఎంటర్‌టెయిన్‌మెంట్ తో పాటు–.. ముఖ్యంగా సినిమా పరిశ్రమలో ఏఐకి డిమాండ్ రోజు రోజుకు పెరుగుతోంది. కథలు రాయడం నుంచి విజువల్ ఎఫెక్ట్స్, యానిమేషన్ సన్నివేశాల వరకు ఏఐ ద్వారా సులభతరం అవుతుంది. ఇప్పటికే కొన్ని షార్ట్ ఫిల్మ్స్, యానిమేటెడ్ క్లిప్స్ మాత్రమే ప్రేక్షకుల ముందుకు రాగా, ఇప్పుడు బాలీవుడ్ నుంచి ఒక భారీ పూర్తి స్థాయి ఏఐ సినిమా రాబోతోందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం 'చిరంజీవి హనుమాన్'. పురాణాల్లో అత్యంత శక్తివంతమైన దేవుడిగా, భక్తుడిగా పేరుగాంచిన హనుమంతుని శౌర్యం, భక్తి, అద్భుత గాథను ఏఐ ఆధారిత యానిమేషన్ శైలిలో చూపించబోతున్నారు. ఇది సాధారణ మిథాలజీ సినిమా కాదు, అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన స్పెషల్ ప్రాజెక్ట్. హనుమంతుని ధైర్యం, భక్తి, సాహసాలను ఇప్పటివరకు స్క్రీన్‌పై చూడని విధంగా చూపించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ని ప్రారంభించారట. ఈ ప్రాజెక్ట్‌ని బాలీవుడ్ ప్రముఖ నిర్మాతలు విక్రమ్ మల్హోత్రా, విజయ్ సుబ్రహ్మణ్యం సంయుక్తంగా నిర్మిస్తుండగా, విజువల్స్, గ్రాఫిక్స్, యాక్షన్ సన్నివేశాలను.. అంతర్జాతీయ స్థాయి టెక్నీషియన్లతో కలసి, ఏఐ సాఫ్ట్‌వేర్‌లను ఉపయోగించి, హనుమంతుని వ్యక్తిత్వాన్ని కొత్త కోణంలో చూపించబోతున్నారని టీమ్ వెల్లడించింది. ఇందులో భాగంగా ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను రేకెత్తించింది. అంతే కాదు ఈ చిత్రం వచ్చే ఏడాది




# థామా హారర్ మూవీలో రష్మిక

స్త్రీ' 'భేదియా', 'ముంజ్యా' లాంటి హారర్ కామెడీ చిత్రాలను తెరకెక్కించిన బాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ మాడ్‌డాక్ ఫిలిమ్స్ మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ హారర్ యూనివర్స్‌లో రాబోతున్న తాజా చిత్రం 'థామా'. ఈ సినిమాకు ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తుండగా.. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా ప్రధనా పాత్రల్లో నటిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే.. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ




రొమాంటిక్ చిత్రంగా రాబోతున్నట్లు– తెలుస్తుంది. ఇక ఈ చిత్రంలో రష్మిక తడకా పాత్రలో కనిపించబోతుండగా.. ఆయుష్మాన్ ఖురానా అలోక్‌గా, నవాజుద్దీన్ సిద్ధిఖీ యక్షసాన్‌గా, పరేశ్ రావల్ రామ్ బజాజ్ గోయెల్‌గా కనిపించబోతున్నారు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**